

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

చిన్నస్వామికి తొలగిన అడ్డంకులు



సంపుటి : 14 సంచిక :77 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 17-03-2026 పేజీలు :12 వెల :03/-


# గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు

**అంతరాయం లేకుండా సరఫరా**

**సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు**




అమరావతి బ్యూరో : గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌టిజిఎస్ నుంచి రాష్ట్రంలోని ఎల్‌పిజి నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై ముఖ్యమంత్రి సోమవారం సమీక్షించారు. ఈ సమావేశానికి ఒఎన్‌జిసితోపాటు చమురు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎల్‌పిజి నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్‌పిజి స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసిఎల్ సంస్థలకు చెందిన 1,154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందన్నారు. హెచ్‌పిసిఎల్ సంస్థ 90 శాతానికి పైగా ఒటిపి ఆధారంగా గ్యాస్ సరఫరా చేస్తోందని, ఆ తర్వాత స్థానాల్లో బిపిసిఎల్, ఐఒసిఎల్ ఉన్నాయని తెలిపారు.

# ఇరాన్‌పై వ్యూహాత్మకంగా దాడి చేశాం – రూవెన్



న్యూఢిల్లీ : ఇరాన్‌పై వ్యూహాత్మకంగా దాడి చేశామని, తమ లక్ష్యాలు దృఢంగా ఉన్నాయని ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ ధృవీకరించారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'వారి సైనిక స్థావరాలపై దాడికి సంబంధించి ఎలాంటి మార్పు లేదు' అని ఆయన అన్నారు. మేము మూడు లక్ష్యాలతో దాడులు చేశాం. మొదటిది న్యూక్లియర్, ఆ తర్వాత బాలిస్టిక్ క్షిపణి, ఇరాన్ లోపల అణు శక్తి సామర్థ్యాలను తగ్గించడం వంటి మూడు లక్ష్యాలతో ఇరాన్‌పై దాడి చేశాము. వీటిపై ఎలాంటి మార్పు లేదు అని రూవెన్ అజార్ తెలిపారు. అయితే అమెరికా- ఇజ్రాయిల్ దాడికి ఇరాన్ సైన్యం కచ్చితంగా ఎదురుదాడికి దిగుతుందని తాము ఊహించామని ఆయన అన్నారు. జూన్‌లో దాడి చేసినప్పుడు ఇరాన్ సామర్థ్యాలను తగ్గించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అయితే ప్రతిదాడిగా ఇప్పుడు ఇరాన్ 12 దేశాలపై దాడి తీవ్రతరం చేయడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని రూవెన్ అజార్ చెప్పారు..

# మేం నౌకలను పంపడం లేదు –జర్మనీ, ఆస్ట్రేలియా



టోక్యో/సిడ్నీ : హార్ముజ్ జలసంధి భద్రత కోసం సైనిక నౌకలను పంపడం లేదని జపాన్, ఆస్ట్రేలియా సోమవారం స్పష్టం చేశాయి. హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు సాయం చేయాలని ట్రంప్ మిత్రదేశాలను కోరిన సంగతి తెలిసిందే. భద్రతా నౌకలను తరలించడంపై తాము ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఇరు దేశాలు పేర్కొన్నాయి. "తమ దేశం స్వతంత్రంగా ఏమి చేయగలతో మరియు చట్టబద్ధంగా ఎటుంటి నిర్ణయాలు తీసుకోగలదో పరిశీలిస్తుంది" నావికాదళ నౌకలను పంపబోమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కేబినెట్ సభ్యురాలు కేథరీన్ కింగ్ తెలిపారు.

# జూన్ నెల దర్శన కోటా విడుదల



తిరుమల : 2026 జూన్ నెలకు సంబంధించి వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు టిటిడి విడుదల చేసే సోమవారం తెలిపింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవలకు సంబంధించిన కోటాను ఈ నెల 18న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఈ నెల 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, జ్యేష్టాభిషేకం టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో, అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

# అమరావతిలో హజ్ హౌస్



వక్ఫ్ ఆస్తులను కాపాడతాం ఇఫ్తార్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాజధాని అమరావతిలో నూతనంగా హజ్ హౌస్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిములకు 21 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. విజయవాడలోని ఎ-ప్లస్ కన్వెన్షన్‌లో ప్రభుత్వం తరపున సోమవారం ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను పూర్తి చేసి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

## ఆశల చిగుళ్ల ఉగాది



# కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి

**మోడీకి రాహుల్ గాంధీ లేఖ**



న్యూఢిల్లీ : దళిత నేత, బిఎస్‌పి వ్యవస్థాపకులు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఆదివారం కాన్షీరామ్ జయంతి సందర్భంగా రాహుల్ ఈ విజ్ఞప్తి చేశారు. సాధికారతకు, ఆశకు కాన్షీరామ్ చిహ్నమని రాహుల్ గాంధీ ఈ లేఖలో అభివర్ణించారు. కాన్షీరామ్ తన ఉద్యమాల ద్వారా బహుజనులు, పేదల్లో రాజకీయ అవగాహన పెంచారని. ఈ దేశం అందరికీ సమానంగా చెందుతుందని వారికి గుర్తు చేశారని రాహుల్ గాంధీ ప్రశంసించారు. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రదానం చేయడం మన దేశానికి ఆయన చేసిన అపారమైన కృషిని గుర్తించినట్లవుతుందని రాహుల్ తన లేఖలో తెలిపారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ నివాళులర్పించారు. ఆయన కృషిని ప్రశంసించారు.

# పెన్షన్ల రద్దు సరికాదు –సిపిఐ



అమరావతి బ్యూరో : కుంటిసాకులతో పెన్షన్లు రద్దు చేయడం సరైంది కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, గత ఎన్నికల సమయంలో ఆర్భాటంగా హామీలిచ్చి, అధికారం వచ్చిన తర్వాత కొత వేయడం ప్రారంభించిందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పథకంలో అర్హులైన కొత్తవారికి పెన్షన్లు అందని ద్రాక్షలా మారినట్లు తెలిపారు. అర్హులైన వారిని కొత్తగా పెన్షన్ జాబితాలో చేర్చడం లేదని, ఉన్న పెన్షన్లను కుదించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. 2024 మార్చి ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 66,34,372 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉండగా, ప్రస్తుతం ఈ సంఖ్య 60,96,108కి పడిపోయిందని తెలిపారు. ఈ రెండేళ్లలోనే 5,38,634 పెన్షన్లు తొలగించినట్లు పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి నాటికి 60,96,108 మంది పెన్షన్ దారులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.2,632 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఏడాదికి మొత్తం రూ.31,554 కోట్లు అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో మాత్రం రూ.27,719 కోట్లు.


# ఫోన్‌పే

**పశ్చిమాసియా సెగ**




బెంగళూరు : ట్రంప్ సామ్రాజ్యవాద చర్యలతో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా స్టాక్ మార్కెట్లు పతనమవుతోన్న నేపథ్యంలో వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్‌పే తన ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ను తాత్కాలికంగా వాయిదా వేసుకుంది. ఐపిఒకు ఇప్పటికే సెబీ నుంచి అనుమతి పొంది.. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.10,000 కోట్లకు పైగా సమీకరించాలని భావించినప్పటికీ ప్రస్తుత అనిశ్చితి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ సిఇఒ సమీర్ నిగమ్ వెల్లడించారు. 65 కోట్ల మంది రిజిస్టర్డ్ యూజర్లతో డిజిటల్ చెల్లింపుల రంగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఈ సంస్థతో పాటు, సుమారు రూ.1.64 లక్షల కోట్లు సమీకరించేందుకు సిద్ధంగా ఉన్న మరో 140 కంపెనీలు కూడా మార్కెట్ స్థిరత్వం కోసం వేచి చూస్తూ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.

## సెల్వ ప్రభుకు రజతం



న్యూఢిల్లీ: అమెరికా వేదికగా జరిగిన ఎన్‌సిఎఎ ఇండోర్ చాంపియన్‌షిప్‌లో భారత యువ అథ్లెట్ సెల్వ ప్రభు రజత పతకంతో మెరి శాడు. ఆదివారం జరిగిన పురుషుల ట్రిపుల్‌జంప్ ఫైనల్లో సెల్వ ప్రభు 17.05మీటర్ల ఎత్తు దూకి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
మంగళవారం 17/03/2026

# దేశంలో ఇంధన (గ్యాస్ సిలిండర్ల ) కొరత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం . ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ



ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన .



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

దేశంలో ఏర్పడిన ఇంధన మరియు గ్యాస్ సంక్షోభానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని నిరసిస్తూ ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అధ్యక్షులు ఫాజిల్ దేశాయ్ అధ్యక్షతన నంద్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతూ ఉండటంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ధరల పెరుగుదల వల్ల మధ్యతరగతి మరియు పేద ప్రజల జీవితం మరింత కష్టతరంగా మారిందని అన్నారు. ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ గ్యాస్ మరియు ఇంధన ధరల పెరుగుదల కారణంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమం అనంతరం నంద్యాల కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసి, ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా నాయకులు, అసెంబ్లీ నాయకులు, వార్డు ఇంచార్జీలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మృతి

పల్లె వెలుగు



కర్నూలు జిల్లాలో పదో తరగతి పరీక్షల వేళ మొదటి రోజు విషాద ఘటన జరిగింది. కర్నూలులోని పరీక్ష కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ అన్వర్ బాషా అకస్మాత్తుగా మృతి చెందారు. గ్యాస్ట్రిక్ సమస్యతో ఆయన అస్వస్థతకు గురవగా సిబ్బంది పరీక్ష కేంద్రం సమీపంలోని అమ్మ హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌లో మృతి చెందినట్లు డీఈవో కార్యాలయం ధ్రువీకరించింది.

# ఇంధన గ్యాస్ సిలిండర్ల కొరతలో బిజెపి వైఫల్యం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 16:



దేశంలో ఏర్పడిన ఇంధన గ్యాస్ సిలిండర్ల సంక్షోభానికి నిరసనగా సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ ఆధ్వర్యంలో వెలుగోడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదల వల్ల సాధన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ డి పి ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ధరల పెరుగుదల వల్ల మధ్యతరగతి పేద ప్రజల జీవితం మరింత కష్ట సాధ్యంగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ధర్మం తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని అన్నారు. పెరుగుదల కారణంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వెలుగోడు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దిన్, కమిటీ సభ్యులు ఫయాజ్, ఇంతియాజ్, మస్తాన్, కార్యదర్శి తోసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ

మహానంది, పల్లె వెలుగు



పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి పోలీస్ సిబ్బందికి సూచించారు. సోమవారం మహానంది మండలంలోని తిమ్మాపురం, గాజులపల్లె గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఎస్సై మాట్లాడుతూ..ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి, విద్యార్థులు మినహా ఇతరులను అనుమతించ కూడదన్నారు.బహిరంగంగా ఎవరు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని, పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది శేషు, తదితరులు పాల్గొన్నారు.

# పంచ సూత్రాలతోనే రైతుల అభివృద్ధి





బండిఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 16:

పంచ సూత్రాలతోనే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తహసిల్దార్ పద్మావతమ్మలు పేర్కొన్నారు. సోమవారం బండి ఆత్మకూరు మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటా చేపట్టిన సర్వే ప్రక్రియను వారితోపాటు ఎంపీడీవో గాయత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది ప్రతిరోజూ 9 రైతు కుటుంబాలను కలిసి అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన ఐదు సూత్రాలు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు వ్యవసాయ సాంకేతికత ఆహార శుద్ధి మరియు ప్రభుత్వ మద్దతు గురించి రైతులకు వివరించారు. ఎంపీఎంఎస్ యాప్ నందు జియో ఫ్రెండ్షిప్ ద్వారా పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు 2026 కు వ్యవసాయ కార్యచరణ ప్రణాళిక తయారీకి రైతులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. మండలంలో 13 రైతు సేవ కేంద్రంలో 7980 రైతు కుటుంబాలు ఉండగా ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో 9 కుటుంబాల ఇంటింట సర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సింధు విఆర్ఓ నాగార్జున గ్రామ టిడిపి నాయకులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి జాకీర్ ఖాన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత పంపిణీ అనంతరం అర్హులైన రైతులందరికీ 6000 డిపిటి ద్వారా ఆధార్ లింకు నా బ్యాంకు ఖాతాలో జమ అయిందని ఏవో పవన్ కుమార్ పేర్కొన్నారు. అర్హత ఉండి లబ్ధి పొందని రైతులు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ సేవలో ఆధార్ ఏకేవైసీ మరియు బ్యాంకు ఖాతాకు ఆధార్ ఎన్పీసీఐ లింకేజీ చేయించుకోవాలని రైతులకు ఏవో విజ్ఞప్తి చేశారు.

# దూడలలో మరణాల నివారణకు టీకాలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 16 :



దూడలలో మరణాలను నివారించి ఆరోగ్యంగా ఎదిగేందుకు వ్యాధి నిరోధక టీకాలు ఎంతో ఉపయోగపడతాయని పశువైద్యాధికారి అనూష పేర్కొన్నారు. సోమవారం బండి ఆత్మకూరు, సంత జుటూరు గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి అనూష మాట్లాడుతూ పాడి పశువులలో వ్యాధి నిరోధించి పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చునని అన్నారు. మగ పశువులలో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడుకోవచ్చునని అన్నారు. బండి ఆత్మకూరులో 500 సంతూర్ గ్రామంలో 200 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని వైద్యాధికారి అనూష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ రామాంజనేయులు విఏ ఆహాలు జయశ్రీ అర్జున్ సతీష్ శివశంకర్ రెడ్డి గోపాలమిత్రాలు శంకర్, పీరు బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులుఉల్లాసంగా పరీక్షలకు పోతున్నారు, ఉత్సాహంగా వస్తున్నారు





దొర్నిపాడుమార్చి 16 పల్లె వెలుగు న్యూస్

సోమవారం నుండి ప్రారంభమైన పది పరీక్షలకు విద్యార్థులు పరీక్ష హాల్లోనికి ఉల్లాసంగా పోయి పరీక్షలు రాసి ఉత్సాహంగా వస్తున్నారు, వీళ్లు రాసిన రాతలకు ఒక నెల రోజుల్లో వీరి భవిష్యత్తు తేలనుంది, మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాల యందు సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు 179మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ముగ్గురు గైరాజులైనట్లు మండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు, కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్యన పరీక్షలు జరుగుతున్నాయన్నారు డిపార్ట్మెంటల్ అధికారిని కే,దుర్గా మల్లేశ్వరి, చీఫ్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, సిట్టింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు, ఏలాంటి మాస్ కాఫింగు కు చోటు లేకుండా ఎస్సై శ్రీకాంత్ తన సిబ్బందిని ఏర్పాటు చేసిపర్యవేక్షణ చేశారన్నారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 16 :



అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం పని చేస్తూ ఉందని బండి ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొండమాల చలమయ్య పేర్కొన్నారు. సోమవారం బి కోడూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటా తిరిగి రైతులకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తూ ఉందని చలమయ్య పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ల ద్వారా రైతులకు మూడు విడుతలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చలమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మల్లేష్ యాదవ్ ప్రతాప్ తో పాటు వ్యవసాయ సచివాలయ అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభమైంది. మండల వ్యవసాయ అధికారులు సిబ్బంది తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి లతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొని రైతులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు.

# అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం, వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వేడిగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ నుంచి రక్షణ కోసం ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు, పళ్లరసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. లేత రంగుల, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించడం మంచిదని, రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు తాగాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు రోజుకు రెండు సార్లు స్నానం చేయడాం మంచిదన్నారు. అత్యవసరం ఉంటేనే ఎండవేళ బయటకు వెళ్లాలని, వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ఉపయోగించాలని సూచించారు. ఇంటిలో గాలి ప్రసరణ ఉండేలా కిటికీలు తెరిచి ఉంచి ఫ్యాన్ ఉపయోగించడం ద్వారా చల్లదనాన్ని పొందవచ్చున్నారు. వేసవిలో చేయకూడనివి తీవ్ర ఎండ సమయంలో అవసరం లేకుండా బయట తిరగకూడదని కలెక్టర్ సూచించారు. సూర్యకిరణాలు మరియు వేడిగాలులకు నేరుగా గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై విక్రయించే చల్లని రంగు పానీయాలు లేదా కలుషిత ఆహారం తీసుకోవద్దని హెచ్చరించారు. వేసవిలో మాంసాహారం మితంగా తీసుకోవడంతో పాటు మద్యం సేవించరాదన్నారు. ఎండ వేళల్లో శరీరానికి అధిక శ్రమ కలిగించే పనులు చేయకూడదని సూచించారు. నలుపు లేదా మందమైన దుస్తులు ధరించడం కూడా నివారించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు రావడం, మగత లేదా గందరగోళం కలగడం, ఫిట్స్ రావడం లేదా అపస్మారక స్థితికి చేరే అవకాశం ఉండటం వడదెబ్బ లక్షణాలని తెలిపారు. ప్రథమ చికిత్స వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడగల ప్రదేశానికి తరలించాలని సూచించారు. చల్లని నీటిలో తడిపిన గుడ్డతో శరీరాన్ని తుడవడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని తెలిపారు. ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) ఇవ్వవచ్చున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు లేదా ద్రావణాలు త్రాగించకుండా, వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. అదేవిధంగా వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్ల వద్ద పోస్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 75 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**





నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1).బనగానపల్లె గ్రామానికి చెందిన గోపాల్ అను వ్యక్తి బియ్యం వ్యాపారం చేస్తున్నానని నన్ను నమ్మించి బియ్యం బస్తాలు తీసుకొని వెళ్లి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు నాకు న్యాయం చేయండని వెలుగోడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నాకు సంబంధించిన రెండు ఎకరాల పొలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించి పొలం దగ్గరికి వస్తే చంపుతానని మహాపతిరావు,రమేష్ ,యశోద ,అనువారు బెదిరిస్తున్నారని నాకు న్యాయం చేయండని కరివేన గ్రామానికి చెందిన జయమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నా ఇంటిని నరేష్ అనే వ్యక్తికి బాడుగకు ఇవ్వడం జరిగింది. 11 నెలలుగా బాడుగ ఇవ్వకుండా ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని న్యాయం చేయండని బిలకలగూడూరు గ్రామానికి చెందిన సుధాకర్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు 4).అయ్యలూరుమెట్ట నందు నూతనంగా నిర్మించుచున్న హెబ్రోన్ ప్రేయర్ హౌస్ ప్రార్థన మందిరం నందు సుమారు 1,20,000/- విలువచేసే కరెంటు వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయినారని న్యాయం చేయండని పాస్టర్ ప్రసన్నకుమార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి జిల్లా ఎస్పీ చర్యలు తీసుకుంటామని బాధితులకు తెలిపారు.

# ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా సోమవారం నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ ఆలోచనలకు ప్రేరణగా పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన విషయం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ అమరావతిలో ఆయన 58 రోజుల నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు గారి ఆశయాలు, త్యాగస్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్ఓ రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మునిసిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కొరత లేదు.. ప్రజలు ఆందోళన చెందవద్దు: జెసి నూరుల్ ఖమర్

**జిల్లాలో అందుబాటులో 18 వేల ఎల్పీజీ సిలిండర్లు**

**అదనంగా చేరుకున్న 7 వేల స్టాక్.. నిరంతరంగా సరఫరా**

**అవకతవకలు జరిగితే '1967' టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయండి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లాలో తగినంత ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, గ్యాస్ కొరతపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితిని వివరించారు. అందుబాటులో పుష్కలమైన నిల్వలు జిల్లాలో ప్రస్తుతం గ్యాస్ నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయని జెసి తెలిపారు. ప్రస్తుత నిల్వ: జిల్లాలో ఇప్పటికే 11 వేల సిలిండర్లు సిద్ధంగా ఉండగా, ఈరోజు అదనంగా మరో 7 వేల సిలిండర్లు జిల్లాకు చేరుకున్నాయని పేర్కొన్నారు. పంపిణీ: ప్రతిరోజూ సగటున 10 వేల సిలిండర్లను వినియోగదారులకు పంపిణీ చేస్తున్నామని, డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా గొలుసు సజావుగా సాగుతోందని వెల్లడించారు. ముందస్తు చర్యలు.. ప్రత్యేక పర్యవేక్షణ సామాన్య ప్రజలతో పాటు అత్యవసర సేవలైన హాస్పిటల్స్, పాఠశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా గ్యాస్ సరఫరా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు జెసి తెలిపారు. గ్యాస్ కొరత ఏర్పడుతుందనే అపోహలతో ప్రజలు అవసరానికి మించి సిలిండర్లను బుక్ చేసుకోవద్దని ఆయన సూచించారు. ఏజెన్సీలకు హెచ్చరిక.. వినియోగదారులకు సూచన గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసినా, కృత్రిమ కొరత సృష్టించినా లేదా సిలిండర్ల కోసం అదనపు నగదు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. గ్యాస్ పంపిణీలో ఏవైనా అవకతవకలు జరిగితే వినియోగదారులు వెంటనే 1967 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌కు దూరమవుతున్న జీవన్ రెడ్డి



**పల్లె వెలుగు**

ఇంటి సమీపంలోని ఫ్లెక్సీల తొలగింపుతో సంకేతాలు..! జగిత్యాల కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. కొన్ని రోజులుగా అసంతృప్తితో రగిలిపోతున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి పార్టీని వీడే ఆలోచనతో ఉన్నట్టు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. కొన్ని రోజులుగా అసంతృప్తితో రగిలిపోతున్న సీనియర్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీని వీడే ఆలోచనతో ఉన్నట్టు సమాచారం. తనను కాదని ఈమధ్యే పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో చిన్నబుచ్చుకున్నారు. కొత్తవారికి పెద్దపీట వేసి.. పాతవారిని అవమానపరుస్తున్నారని పలుమార్లు ఆవేదన వ్యక్తం చేసిన జీవన్ రెడ్డి కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలకు బలం చేకూర్చేలా సోమవారం ఆయన ఇంటికి సమీపంలోని కాంగ్రెస్ ఫ్లెక్సీలను అభిమానులు తొలగించారు. కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తున్న జీవన్ రెడ్డి తాడోపేడో తేల్చుకోవాలని భావిస్తున్నారు. సీనియర్ నాయకుడైన తనకు సముచిత ప్రాధాన్యం లభించకపోవడంతో పలుమార్లు రేవంత్ సర్కార్‌పై మండిపడిన ఆయన.. కొత్త దారి చూసుకోవాలనే ఆలోచనతో ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం పనితీరుపై తీవ్ర ధిక్కార స్వరం వినిపిస్తున్న జీవన్ రెడ్డి సోమవారం కలెక్టరేట్ వద్ద రైతులతో కలిసి నిరసన లో పాల్గొన్నారు. తద్వారా పార్టీ మార్పుపై క్లారిటీ ఇవ్వకున్నా .. మారడం పక్కా అనే సంకేతాలు ఇచ్చారు జీవన్ రెడ్డి. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి నివాసం వెలుపల ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఫ్లెక్సీలను ఆయన అభిమానులు తొలగించారు. కాంగ్రెస్ ఫ్లెక్సీ తొలగిస్తున్న జీవన్ రెడ్డి అభిమానులు జీవన్ రెడ్డి ఆదేశాలతోనే వారు ఫ్లెక్సీలను చించేసి.. తొలగించినట్టు సమాచారం. ఇటీవల పరిణామాల నేపథ్యంలో జీవన్ రెడ్డి పయనమెటు? అన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సోమవారం ఉదయం జీవన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. ఆయన లైట్ తీసుకున్నట్టుగా తెలుస్తోంది. నలభై ఏండ్ల కాంగ్రెస్ ప్రయాణానికి మీరిచ్చిన బహుమతి ఇదేనా? ..ఇక కాంగ్రెస్ తో నా ప్రయాణం చాలు అంటూ జీవన్ రెడ్డి బదులిచ్చినట్టు సమాచారం.

# నంద్యాల హిందూ స్మశాన వాటిక స్వర్గధామం వెబ్ సైట్ ఆవిష్కరణ




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

వెబ్ సైట్ ప్రారంభించిన వెదుర్ల రామ చంద్ర రావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ. స్వర్గధామం అభివృద్ధిలో నవనిర్మాణ సమితి సేవలు ప్రశంసనీయం: వెదుర్ల రామ చంద్ర రావు. స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి అందరూ సహకరించాలి: డాక్టర్ రామకృష్ణారెడ్డి. స్వర్గధామం స్మశాన వాటిక అందమైన బృందావనంలా తీర్చిదిద్దాము: డాక్టర్ మధుసూదనరావు. నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన స్వర్గధామం హిందూ స్మశాన వాటికల వెబ్ సైట్ మధుమణి సమావేశ భవనంలో నవనిర్మాణ సమితి అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామ చంద్ర రావు, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి ప్రారంభించారు. స్వర్గధామం వెబ్ సైట్ ను నంద్యాల నేషనల్ కంప్యూటర్స్ నిర్వాహకులు షణ్ముఖ శ్రీనివాస్, బోయిలకుంట్ల గ్రామ నివాసి సాయినాథ్ రెడ్డి సారథ్యంలో యువ సాంకేతిక ఇంజనీర్లు గౌసియా, లహరి, మణికుమార్ లు పూర్తి ఉచితంగా సేవా దృక్పథంతో రూపొందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ నంద్యాల ఆంజనేయ స్వామి దేవాలయం వెనుక ఉన్న స్మశాన వాటిక, పి.వి. నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలను పరిశుభ్రమైన, స్మశాన వాటికలుగా పట్టణ ప్రజల సహకారంతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇక్కడ అందుతున్న సేవలు గురించి ఎక్కడ ఉన్న వారైనా తెలుసుకోవడం కోసం,వీటి అభివృద్ధి కొరకు సహాయం చేయ దలుచుకున్న వారికి అనువుగా వెబ్ సైట్ రూపొందించడం జరిగిందన్నారు. అనాధ శవాలకు పూర్తి ఉచితంగా సేవలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు మాట్లాడుతూ మృతి చెందిన ప్రతి హిందువు కు గౌరవంగా అంత్యక్రియలను నిర్వహించుకునే విధంగా స్వర్గధామం నిర్వాహకుల సేవలు ప్రశంసనీయమన్నారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్గధామం చేస్తున్న సేవలు వివిధ సోషల్ మీడియాల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియవలసిన అవసరం ఉందన్నారు.స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల స్వర్గధామం పట్టణంలోనే కాకుండా పరిసర గ్రామాలకు కూడా సేవలు అందించడం అభినందనీయమన్నారు. నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మృతదేహాలను భద్రపరచడానికి శీతలీకరణ కేంద్రాన్ని భవిష్యత్తు లో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి, పట్టణ ప్రముఖులు గెలివి రామకృష్ణ, శేషు బాబు, కశెట్టి కృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది రావినూతల దుర్గాప్రసాద్, పరమేశ్వర రాజశేఖర్, దేవరశెట్టి శ్రీనివాసులు, ద్వారకా వసంత్, దాతలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తొలిరోజు పది పరీక్ష ప్రశాంతం

పది పరీక్షలకు తొలిరోజు 98.50శాతం హాజరు





10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు

హోళగుంద పల్లె వెలుగు మార్చి 16

పదో తరగతి పరీక్ష మండలంలో సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది. విద్యార్థులు ఉదయం పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నా రు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మండల వ్యాప్తంగా 3 పరీక్ష కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.30 నిమిషాలకు విద్యార్థులు మొదటి పరీక్షకు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 3 పరీక్ష కేంద్రాల్లో 666 మంది పదో తరగతి విద్యార్తులకు 656 మంది విద్యార్థులు హాజరుకాగా, 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండల వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీమైన సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా జరగడం కోసం పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువగా వ్యక్తులు ఉంటే గుమికూడకుండా 100మీటర్ల దూరం వరకు పోలీ సులు వారిని పంపించేశారు. విభిన్న ప్రతిభావంతురాలైన సంగీతకు అధికారులు రామలక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు (స్క్రైబ్) తొమ్మిదో తరగతి చదువుతున్న దేవేంద్ర అను విద్యార్థితో పరీక్ష రాయించారు.

# శాంతిరాం హాస్పిటల్‌లో అరుదైన గుండె ఆపరేషన్ల విజయం

రోటా' చికిత్సతో నలుగురు వృద్ధులకు పునర్జన్మ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాలలోని శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం వైద్య రంగంలో అరుదైన ఘనతలను సొంతం చేసుకుంటోంది. గుండె రక్తనాళాల్లో తీవ్రమైన కాల్షియం అడ్డంకులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నలుగురు వృద్ధులకు అత్యంత క్లిష్టమైన 'రోటా' ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. వార్త వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల నంద్యాలకు చెందిన ఎన్. రంగ లక్ష్మమ్మ (83 ఏళ్లు) మరియు దువ్వూరు మండలం, ఇడమడక గ్రామానికి చెందిన ఎం. సావిత్రమ్మ (70 ఏళ్లు) గుండె సమస్యలతో శాంతిరాం ఆస్పత్రిలో చేరారు. వీరి రక్తనాళాల్లో కాల్షియం రాయిలా పేరుకుపోవడంతో సాధారణ స్టెంటింగ్ చేయడం సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో కార్డియాలజిస్టులు డాక్టర్ టి. నిషితా రెడ్డి, డాక్టర్ ఈ. నిఖిల్ ప్రవీణ్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వీరికి అత్యంత నైపుణ్యంతో 'రోటా' చికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి తప్పించారు. గతంలోనూ విజయవంతమైన చికిత్సలు: కాగా, ఇదే తరహా క్లిష్టమైన సమస్యతో బాధపడుతున్న నంద్యాల ప్రాంతానికి చెందిన పెద్దా లింగమయ్య మరియు బీకర్ బీ అనే రోగులకు కూడా గత జనవరి నెలలో వైద్యులు విజయవంతంగా 'రోటా' ప్రొసీజర్లు నిర్వహించారు. వరుసగా ఇలాంటి సంక్లిష్టమైన కేసులు విజయం సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. వైద్యుల వివరణ: ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. "వృద్ధాప్యంలో కాల్షియం వల్ల గట్టిపడిన రక్తనాళాలను క్లియర్ చేయడానికి 'రోటా' టెక్నాలజీ ఎంతో కీలకం. సాధారణంగా ఇలాంటి చికిత్సల కోసం హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ శాంతిరాం




హాస్పిటల్‌లోని అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ వసతులతో, తక్కువ ఖర్చుతో స్థానికంగానే ఈ క్లిష్టమైన చికిత్సలను అందిస్తున్నాం. ప్రస్తుతం రోగులందరూ కోలుకొని క్షేమంగా ఉన్నారు," అని తెలిపారు. అత్యంత నైపుణ్యంతో చికిత్సలు అందిస్తున్న వైద్య బృందాన్ని శాంతిరాం హాస్పిటల్ యాజమాన్యం మరియు రోగుల కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా రామకృష్ణ నాయక్ నియామకం









నియామక పత్రాలు అందజేసిన మున్సిపల్ కమిషనర్ రాజేష్ చంద్ర, డ్రగ్స్ కంట్రోల్ ఆశా


వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యం: చైర్మన్ రామకృష్ణ నాయక్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా రామకృష్ణ నాయక్ ఎన్నికయ్యారు. కడపలోని నిర్మల ఫార్మసీ కళాశాల వేదికగా జరిగిన కార్యక్రమంలో నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజేష్ చంద్ర, డ్రగ్స్ కంట్రోల్ అధికారిణి ఆశా రామకృష్ణ నాయక్ కు నియామక పత్రాలను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా, వైస్ చైర్మన్‌గా కార్తీక్, జనరల్ సెక్రటరీగా ముద్దుల కృష్ణలు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గానికి జ్ఞాపికలు, శాలువాలు అందజేసి నేతలు అభినందనలు తెలిపారు. హక్కుల రక్షణే మా బాధ్యత.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం-1986 మరియు 2020లో వచ్చిన నూతన మార్పుల గురించి వివరించారు. ప్రతి వినియోగదారునికి భద్రత, సమాచారం, ఎంపిక, వినబడే హక్కు, పరిహారం మరియు విద్యాహక్కు వంటి ఆరు ప్రాథమిక హక్కులు ఉంటాయని గుర్తు చేశారు. జిల్లాలో అక్రమాలపై గళం.. కర్నూలు జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు: నాణ్యత లేని నీరు: జిల్లాలో 80 శాతం వాటర్ ప్లాంట్లు ఎటువంటి అనుమతులు (×ూా, ×ూ×, ఖీూాూా×) లేకుండా తక్కువ ఖర్చుతో నాణ్యత లేని నీటిని విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నాయి. కల్తీ ఆహారం: రెస్టారెంట్లలో రుచి కోసం హానికరమైన పొడులు కలపడం, స్వీట్ షాపుల్లో అపరిశుభ్రత పెరిగిపోవడంపై నిఘా ఉంచుతామని హెచ్చరించారు. మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘన: ఫార్మసీ యాక్ట్-1948, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్-1940 ప్రకారం ప్రతి మందుల షాపులో ఫార్మసిస్ట్ ఉండాలి. కానీ, అర్హత లేని వారు యాంటీబయాటిక్స్ విక్రయిస్తూ వినియోగదారులను నష్టపరుస్తున్నారని మండిపడ్డారు. నష్టపరిహారం పొందే మార్గాలు: వినియోగదారులు ఏదైనా వస్తువు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఆయన సూచించారు. మోసపోయిన పక్షంలో కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించాలని..జిల్లా కోర్టు: 0 నుండి 5 లక్షల వరకు.రాష్ట్ర కోర్టు: 5 లక్షల నుండి 2 కోట్ల వరకు. జాతీయ కోర్టు: 2 కోట్ల పైన పరిహారం కోసం కేసులు వేసి న్యాయం పొందవచ్చని వివరించారు. వినియోగదారులను చైతన్య పరచడమే తమ కమిషన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలి. గడువు దాటిన పెండింగ్ దరఖాస్తులపై కఠిన చర్యలు. కలెక్టరేట్‌లో ఘనంగా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు సమర్పించే అర్జీలను అధికారులు సత్వరమే పరిశీలించి, బాధితులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. గడువు లోపే పరిష్కారం కావాలి. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. నిబంధన: ఏ ఒక్క అర్జీ కూడా నిర్దేశించిన కాలపరిమితి మించకూడదని, గడువు లోపే పరిష్కారం చూపాలని ఆదేశించారు. పెండింగ్ ఫైళ్లు: అధికారులు తమ లాగిన్‌లలో ఉన్న 'ఎట్ టు వ్యూ' అర్జీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, పెండింగ్ లేకుండా చూడాలన్నారు. నాణ్యత లేని పరిష్కారాలపై అసహనం పరిష్కరించిన అర్జీలు మళ్లీ 'రీ-ఓపెన్' అవుతున్నాయంటే, అధికారులు సరైన పరిష్కారం చూపలేదని అర్థమని జెసి పేర్కొన్నారు. అటువంటి పరిస్థితి రాకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రతి సమస్యను మానవీయ కోణంలో ఆలోచించి, అర్జీదారునికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుండి విద్యా, వైద్యం, భూ సమస్యలు మరియు సంక్షేమ పథకాలకు సంబంధించిన అనేక వినతులు అందాయి. ముఖ్య గమనిక: పత్రికలో వేయడానికి ఈ వార్తతో పాటు "జెసి గారు అర్జీలు స్వీకరిస్తున్న ఫోటో" లేదా "సునయన ఆడిటోరియంలో అధికారుల సమావేశం" ఫోటో ఉంటే వార్తకు మరింత నిండుదనం వస్తుంది.

# అమరజీవి త్యాగం.. తెలుగు జాతికి స్ఫూర్తి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కలెక్టరేట్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు. ఆయన ఆశయాలను యువత పుణికిపుచ్చుకోవాలి. అమరావతిలో 58 అడుగుల విగ్రహావిష్కరణను తిలకించిన జిల్లా యంత్రాంగం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జీవితం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక సేవకే అంకితం..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 1901 మార్చి 16న జన్మించిన శ్రీరాములు గారు, ఉన్నత చదువులు చదివి రైల్వేలో మంచి ఉద్యోగం చేస్తున్నప్పటికీ, గాంధీజీ బోధనలకు ప్రభావితులై దేశ సేవకు అంకితమయ్యారని గుర్తు చేశారు. భార్యాబిడ్డలను కోల్పోయిన వ్యక్తిగత దుఃఖాన్ని దిగమింగి.. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. దళితుల హక్కుల కోసం, దేవాలయ ప్రవేశం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. యువతకు హితవు "దేశం మనకేమి ఇచ్చింది అన్నదాని కంటే, మనం దేశానికి ఏమి చేయగలం అని ఆలోచించాలి" అని కలెక్టర్ యువతకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వంటి వ్యాపకాలలో పడి అమూల్యమైన జీవితాన్ని వృధా చేసుకోవద్దని, పొట్టి శ్రీరాములు గారి నిస్వార్థ త్యాగాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అమరావతిలో విగ్రహావిష్కరణ: చారిత్రక ఘట్టం రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విగ్రహావిష్కరణ భావితరాలకు ఆయన చరిత్రను గుర్తు చేస్తుందని డిసిఎమ్ఎస్ చైర్మన్ నాగేశ్వర రావు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శ్రీరాములు గారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు కోరారు. తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరూ ఆయన నామస్మరణ చేయాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను పిల్లలకు వివరించాలని వారు పిలుపునిచ్చారు. సేవా మూర్తులకు సన్మానం జిల్లాలో ఆర్యవైశ్య సంఘం మరియు పొట్టి శ్రీరాములు కమిటీ తరపున సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న శేషగిరి శెట్టి, డాక్టర్ రంగయ్య, జ్ఞానేశ్వర్, రత్న ప్రసాద్, మారం నాగరాజు సహా పలువురు ప్రముఖులను కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అమరావతిలో జరిగిన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు విక్రమ్ సింగ్, రామాంజనేయులు, రామగిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో పకడ్బందీగా పది పరీక్షలు







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లెలోని క్రీస్తుజ్యోతి, జడ్పీ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన సీట్లు చూసుకుని పరీక్ష సమయానికి ముందే చేరుకున్నారు. విద్యార్థులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి కనిపించింది. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు. విద్యార్డులు వెంట వచ్చిన తల్లి తండ్రులు, ఉపాద్యాయులు, స్నేహితులు పరీక్షలు బాగా రాయాలని బెస్ట్ ఆఫ్ లక్, దైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. మహానంది మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 227 పంది విద్యార్థులు హాజరవాల్సిందిగా 225 హాజరయ్యారని, గాజులపల్లెలోని క్రీస్తు జ్యోతి పాఠశాలలో 173 విద్యార్థులు హాజరయ్యారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 127 కు గాను 124 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య తెలిపారు. మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో 527 విద్యార్థులకు గాను 522 విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు.

# నందీశ్వరుని ప్రదోషకాల పూజలు

**మహానంది, పల్లె వెలుగు**





ప్రముఖ శైవ క్షేత్రం మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరునికి వేద పండితులు ప్రదోషకాలంలో విశేష అభిషేకాలు, అర్చనల పూజలను వేదోక్తంగా చేశారు. సోమవారం ఫాల్గుణ బహుళ త్రయోదశి నంది ప్రదోషం సందర్భంగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో విశేషాభిషేకాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే గణపతిపూజ, పుణ్యహవాచనం, పీఠార్చన, క్షీరం,గంధం, పలురకాల చూర్ణాలతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# దుర్వేసి గ్రామం లో అన్నదాత సుఖీభవ గురించి టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమం



గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు మరియు మన ప్రియతమ నాయకురాలు, పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి సూచనల మేరకు "అన్నదాత-సుఖీభవ" డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా పాణ్యశీ నియోజకవర్గం పరిధిలోని గడివేముల మండలశీ,దుర్వేసి గ్రామాశీ లో, 1వ వార్డ్ 2వార్డ్ లలో ఈ రోజు 16, 03, 2026,సోమవారం. డోర్ టు డోర్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో,పాణ్యం మార్కెట్ యార్డ్ చేర్మెన్ శ్రీమతి అంగజాల గీత యాదవ్ .పాణ్యం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణ యాదవ్ అగ్రికల్చర్ ఆఫీసర్. కిరణ్ కుమార్. వెంటినరీ డాక్టర్ సారధి గార పోతిరెడ్డి గోపాల్ రెడ్డి. బూత్ ఇంచార్జ్ ఘా. మద్దయ్యా. చల్ల వెంకటరమణ. ఐ. దస్తగిరి. దాది. వెంకటసుబడు. ఘా. శ్రీనివాసులు. జి. వెంకటరమణ ఈ కార్యక్రమం లో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పల్లెవెలుగు మార్చి 16**

# జిల్లాలో ఎల్ పి జి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

**ప్రజలు అపోహలు నమ్మకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే బుకింగ్ చేసుకోవాలి.జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో వంట గ్యాస్ (ఎల్ పి జి) సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని, ప్రజలు అపోహలకు లోనవకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదు స్వీకరణలో భాగంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా, పర్యవేక్షణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ప్రతిరోజూ సగటున సుమారు 10,000 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయన్నారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని అధికారులు తెలిపారు. అయితే గత 34 రోజులుగా గ్యాస్ బుకింగ్స్ సంఖ్య అసాధారణంగా పెరిగి రోజుకు సుమారు 46,000కు చేరుకుందని, కొంతమంది వినియోగదారులు ఖాళీ సిలిండర్లు లేకపోయినా ముందస్తుగా బుకింగ్స్ చేస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జేసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 35 గ్యాస్ ఏజెన్సీల కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు మండల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించామన్నారు. ఈ అధికారులు ప్రతి ఆరు గంటలకు ఒకసారి గ్యాస్ స్టాక్, బుకింగ్స్ మరియు డెలివరీ వివరాలను సమీక్షించి నివేదికలు సమర్పించాలని ఆదేశించామన్నారు. గ్యాస్ సిలిండర్ల మళ్లింపు లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అక్రమాలను అరికట్టేందుకు ఆర్‌డీవోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ సంస్థలకు ప్రాధాన్యత. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, సంక్షేమ వసతిగృహాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు (జీజీహెచ్ వంటి) సంస్థల్లో గ్యాస్ కొరత లేకుండా అవసరమైన సిలిండర్ల సరఫరాను ప్రాధాన్యతతో అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు. గ్యాస్ సరఫరా సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌లో వెల్ఫేర్, హెల్త్ మరియు ఎడ్యుకేషన్ విభాగాల ప్రతినిధులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 16**



సి బెలగల్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునప్ప ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాణమ్మ తెలిపారు ఎంపీడీవో మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు జరగబోయే సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని పంచాయితీల ఎంపిటిసిలు సర్పంచులు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో తప్పక హాజరు కావాలన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 16**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సి బెళగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రాణెమ్మ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో రాణెమ్మ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాణి మాట్లాడుతూ తెలుగు వాళ్ళ కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1952లో మద్రాసులోనే పలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు దివంగత పొట్టి శ్రీరాములు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారని వివరించారు ఆయన మృతితో ఎంతోమంది విద్యార్థులు అభ్యుదయ వాదులు బయటకు వచ్చి పోరాడి ఆంధ్రప్రదేశ్ సాధన కోసమే కాకుండా సాంఘిక అసమానతలు దురాచారాలపై కూడా పొట్టి శ్రీరాములు అనేక పోరాటాలు చేశారని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణమ్మ డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి ఏవో శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేజిబివి బేతంచెర్లలో 6వ తరగతి ప్రవేశాలు ప్రారంభం

**- ప్రిన్సిపల్ అబిదా బేగం**



**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( మార్చి 16 )**

బేతంచెర్ల పట్టణ సమీపంలో ఉన్న కేజిబివి పాఠశాలలో 202627 విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభం అయినాయని ప్రిన్సిపాల్ అబిదా బేగం సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు . ఆమె మాట్లాడుతూ... మార్చి 12 నుండి అధికారిక వెబ్సైట్లో అడ్మిషన్లు అందుబాటులోకి వచ్చాయని, అనాథలు మరియు తల్లి లేదా తండ్రి లేని విద్యార్థినులు అర్హులు కావున వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ ద్వారా స్వీకరించబడతాయని, దరఖాస్తుల పరిశీలన అనంతరం రాష్ట్ర కార్యాలయం ఎంపిక జాబితాను విడుదల చేయనుందని, ఎంపికైన విద్యార్థినులకు మెసేజ్ (సందేశం) వస్తుందన్నారు . మెసేజ్ వచ్చిన వారు తమ దరఖాస్తు ఫారం మరియు సర్టిఫికెట్లను పాఠశాలలో సమర్పించాలన్నారు. అడ్మిషన్లు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని ఆమె అన్నారు. కాబట్టి ఎటువంటి దళారులను నమ్మకూడదని కేజిబివి బేతంచెర్ల ప్రిన్సిపాల్ ఎస్. అబిదా బేగం సూచించారు.

## కొండాపురంలోరైతన్న మీకోసం కార్యక్రమం



**దొర్నిపాడు మార్చి 16 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని కొండాపురం గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ అధికారిని ప్రమీల ఆధ్వర్యంలోరైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా  కోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ప్రమీల రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్రా 2047 సాధించుటకు పంచ సూత్రాలను రైతులకు వివరించడం జరిగింది అనివారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1.నీటి భద్రత, డిమాండ్, ఆధారిత పంటల సాగు ,అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ,ప్రభుత్వ పూర్తి మద్దతు గురించి రైతులకు వివరించడం జరిగింది అన్నారు, అదేవిధంగా వచ్చే సీజన్ లో ఎల్ నినో వటటవష్ కారణంగా వర్షాలు తక్కువగా ఉంటాయని దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులుపంటలు ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో ఘనంగా 'ఇఫ్తార్ విందు': పాల్గొననున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**పల్లె వెలుగు -ప్యాపిలి**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం ఈనెల 18వ తేదీ (బుధవారం) ప్యాపిలి పట్టణంలో భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక జామియా మసీదు ఆవరణలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆత్మీయ కలయిక ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మసీదులో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో (దువా) పాల్గొంటారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఆత్మీయంగా ఇఫ్తార్ విందు స్వీకరించనున్నారు. మత సామరస్యాన్ని చాటిచెప్పేలా, రంజాన్ పవిత్రతను గౌరవిస్తూ ప్రతి ఏటా నిర్వహించే ఈ సంప్రదాయాన్ని ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మసీదు ఆవరణను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మతాల మధ్య సోదరభావాన్ని పెంపొందించేందుకు, రంజాన్ మాసపు విశిష్టతను చాటిచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు వేదికలుగా నిలుస్తాయి. ప్యాపిలి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు, మత పెద్దలు మరియు అభిమానులు ఈ ఇఫ్తార్ విందుకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రజా ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి







**పీజీఆర్ఎస్ ద్వారా 240 దరఖాస్తుల స్వీకరణ**

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 138 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా, వాటిని నిర్ణీత సమయంలో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పరిష్కరించాల్సిన 2,797 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అలాగే రీ-ఓపెన్ అయిన 293 దరఖాస్తులను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, వాటిని ముందుగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 138 అర్జీల స్వీకరణ. భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 138 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి - 7, అడంగల్ సవరణలకు సంబంధించినవి - 24, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించినవి - 22, 22-ఎ భూములకు సంబంధించినవి - 8, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి - 24, రెవెన్యూ కోర్టు విచారణలు / ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 34, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి - 34, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి - 7 వచ్చాయని కలెక్టర్ వివరించారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు. 1) సంజామల మండలం రామభద్రపల్లె గ్రామానికి చెందిన మహేశ్వరమ్మ తన తండ్రికి ఎనిమిది మంది సంతానం ఉన్నప్పటికీ, ముగ్గురు సంతానం అనుమతి లేకుండా నకిలీ సంతకాలతో కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం పొందుతూ ఆస్తి భాగాల పంపిణీకి ప్రయత్నిస్తున్నారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే భాగాల పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ఆర్డీఓను ఆదేశించారు. అలాగే కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రంపై సమగ్ర విచారణ చేపట్టాలని సంజామల తహశీల్దార్ను ఆదేశించారు. 2) పగిడ్యాల మండలానికి చెందిన జి. సువర్ణ తాను వైకల్యంతో బాధపడుతున్నానని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. 3) బేతంచెర్ల మండలం బుగ్గనపల్లె గ్రామానికి చెందిన పుల్లన్న తన తండ్రి పేరు మీద ఉన్న పొలంలోకి మనవడు ప్రవేశించనీయకుండా అడ్డుకుంటున్నారని, అలాగే ఆ భూమిని డిస్ప్యూట్ రిజిస్టర్లో నమోదు చేయడం వల్ల భూ లావాదేవీలు జరగడం లేదని జిల్లా కలెక్టర్కు దరఖాస్తు చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని బేతంచెర్ల తహశీల్దార్ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రైతన్న - మీకోసం' వారోత్సవాలు

**పల్లె వెలుగు దిన పత్రిక**

గడివేముల మండలం లోని అన్ని గ్రామాలలో ఈ నెల మార్చి 16 నుండి 25 వరకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఇతర వ్యవసాయ అనుబంధ శాఖలు కలిసి ప్రతి గ్రామంలో పంచ సూత్రాలతో ఇంటింటా సర్వే నిర్వహించి రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది., ఈ సర్వేలో భాగంగా ఖరీఫ్ 2026 కార్యచరణ ప్రణాళిక తయారీకి రైతుల సూచనలు మరియు ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుంది. గ్రామంలో రైతు సేవా కేంద్రం సహాయకులు, పశువర్ధక శాఖ సిబ్బంది,ఎ=గా వీఆర్వో,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,ఎనర్జీ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అభ్యుదయ రైతులతో మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు 90 కుటుంబాలు సర్వే చేయడం జరుగుతుంది. అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రా లు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పం టలు, అగ్రిటెక్, ఆహార శుద్ధి, మరియు ప్రభుత్వ మద్దతు గురించి వివరించి జియో ఫెన్సింగ్ ద్వారా పకడ్బందీగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది. రైతులకు గౌరవ ముఖ్యమంత్రి గారి  సందేశాన్ని కర పత్రాల ద్వారా అందించడం జరుగుతుంది. మండలంలోని రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. పంట నమోదు రబీ 2025-26 సంబంధించి మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు రైతులు వేలి ముద్రలు ( రైతు) కేవైసీ తప్పకుండా వేయాలి. వేలి ముద్రలు వేసిన రైతులకు మాత్రమే పంట కొనుగోలు అయిన జొన్నలు, మొక్కజొన్న, కందులు, శనగ మరియు ఇతర ప్రభుత్వ పథకాలు పొందుతారు. అలాగే రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి,,(ఏపీ ఏఐఎంఎస్ ) యాప్ రైతు యాప్ ను తప్పకుండా ఇంస్టాల్ చేసుకోవాలి. ఈ యాప్ ద్వారా రైతులకు పంట నమోదు వివరాలు, మార్కెట్ ధరల



వివరాలు, పంట సాగు పద్ధతులు,పంట చీడ పీడల నివారణ మొదలగు సమాచారం అందుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జీకే. పవన్ కుమార్ గారు, గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి గారు, పాణ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డి. వెంకట రమణ రెడ్డి గారు, బి. షణ్ముఖ రెడ్డి గారు, విలేజ్ రెవెన్యూ అధికారి , నాయుడు , గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ రాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం రాత్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ  కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టి వేడుకలు జరుపుకున్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు  నాయకులు, కార్యకర్తలు సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంచెంచెర్వుపల్లిలో గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 16**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇశ్రా, ఉపసర్పంచ్ సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సునీత, రాజు, చంద్రు, మురళి, ప్రవళిక, స్రవంతి, సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు అవసరమైన పంచాయితీ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మద్ది మహేందర్, గ్రామపంచాయితీ సిబ్బంది, విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామ అశోక్, నిఘా పత్రిక ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బుద్దే రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చంద్రబాబు నాయకత్వంలోనే మైనారిటీల సంక్షేమం









-రూ.6000 కోట్లు పైగా కేటాయించిన రాష్ట్రం ఏపీనే

-గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం సున్నా

-కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ లను పూర్తి చేయని గత ప్రభుత్వం

-రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందు సమావేశంలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి,మార్చి16. పల్లె వెలుగు:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి నేటి వరకు ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యలతో కూడిన సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రస్థాయితో పాటు, అన్ని జిల్లాలలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఏ-కన్వెన్షన్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన ముస్లిం మైనారిటీలను ఉద్దేశించి మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. రాష్ట్రం కోసం,రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని, ఈ ఘనత చంద్రబాబుకి దక్కుతుందని అన్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుకు రూ. 1.50కోట్లు నిధులు విడుదల చేసిన ఘనత కూడా చంద్రబాబుదే నని అన్నారు. మైనారిటీ కుటుంబాలకు అండగా "తల్లికి వందనం" రాష్ట్రంలో అమలవుతున్న తల్లికి వందనం పథకం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలు, శ్రామిక కుటుంబాల్లోని పిల్లల చదువుకు విశేషంగా లబ్ధి చేకూరుతోందని మదనపల్లెలో తనకు ఎదురైన ఒక ప్రత్యక్ష ఉదాహరణ అంశాన్ని మంత్రి ఫరూక్ సమావేశంలో వెల్లడించారు. ఏ ప్రభుత్వంలో మైనారిటీలకు మేలు జరిగిందన్న విషయాన్ని మైనారిటీలందరూ గుర్తించి గుండెల్లో పెట్టుకోవలసిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. మదనపల్లెలో తాను ఒక సమావేశానికి హాజరు అయిన నేపథ్యంలో ఒక ముస్లిం వ్యక్తి వచ్చి తనకు దండ వేశారని, నాకెందుకు వేస్తున్నారని అడగగా.. తనకు 12 మంది పిల్లలు.. అందులో 6 మందికి తల్లికి వందనం మంజూరు అయిందని చెప్పి సంతోషం వ్యక్తం చేశారన్నారు. దీన్నిబట్టి తల్లికి వందనం పథకం తో మైనారిటీలు, పేదలు, శ్రామిక కుటుంబాలలోని పిల్లలకు ఎంత మేలు జరిగిందన్న విషయం, చదువుకు ఇచ్చిన ప్రాధాన్యత నెరవేరిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని మంత్రి ఫరూక్ అన్నారు. ఏపీలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 6000 కోట్ల బడ్జెట్ ను కేటాయించిన ఘనత దేశం లోని ఏ రాష్ట్రంలో కూడా లేదన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ. 3000 కోట్లతో మైనారిటీల సంక్షేమం కు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నాంది పలికిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం సున్నా. 2019-2024 గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ఒక్క పైసా ఖర్చు చేయలేదని, అభివృద్ధి సున్నా అని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వంలో 342 షాదిఖానాలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే కేవలం రెండు షాదీఖానాలను మాత్రమే గత ప్రభుత్వం నిర్మించిందని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం విజయవాడలో హౌస్ కు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ కు, కడపలో హజ్ హౌస్ కు నిధులు కేటాయించి దాదాపుగా నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సొంత ఊరు పులివెందులలో కూడా షాది ఖానా నిర్మించలేదని, కడపలో హజ్ హౌస్, గుంటూరులో క్రిస్టియన్ భవన్ ల నిర్మాణాలను కూడా పట్టించుకోకుండా, పెండింగ్ పనులను పూర్తి చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం, ఉపాధి కోసం ఆటోనగర్ లను ఏర్పాటు చేసి, భూములు కేటాయించిన ఘనత కూడా చంద్రబాబు దేన ని అన్నారు. నంద్యాల, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఆటోనగర్ లు చంద్రబాబు హయాంలోనే ఏర్పాటు అయిన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. 2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో 49,161 మంది ఉపాధి కోసం రూ.280 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మైనారిటీ యువత శిక్షణ కోసం 41088 మందికి రూ. 53.89 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణకు ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మైనారిటీలందరూ గుండె మీద చేయి వేసుకొని ఏ ప్రభుత్వమైతే తమ సంక్షేమానికి కృషి చేసిందో, ఆ ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. రంజాన్ కు ఒకరోజు ముందు హిందువుల పర్వదినం ఉగాది, మరుసటి రోజు రంజాన్ పర్వదినాల సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా హిందువులు,ముస్లిం లందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

# బిచ్చానాయక్ తండా జిపిలో డిఎల్పిఓ విచారణ





పొంతన లేని తీర్మానాలు, బిల్లులు.

రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహం.

**కేసముద్రం, మార్చి 16**

గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన బిచ్చానాయక్ తండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇసంపల్లి నాగార్జునపై డిఎల్పిఓ స్వరూప ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని బిచ్చానాయక్ తండా గ్రామ పంచాయతీలో సోమవారం డిఎల్పిఓ స్వరూప విచారణ చేపట్టారు. రెండు సంవత్సరాల ప్రత్యేక అధికారుల పాలనలో జరిగిన అవకతవకలపై కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఎల్పిఓ సందర్శన ఉందనే సమాచారంతో గ్రామ పంచాయతీలో ఉండాల్సిన రికార్డులను కార్యదర్శి ఇంటి నుండి తీసుకురావడం గమనార్హం. అప్పటికప్పుడు కారులో నుండి రికార్డు పుస్తకాలను గ్రామ పంచాయతీలో సిబ్బందిచే పెట్టించాడు. గ్రామ పంచాయతీ నిధుల విషయంలో అవకతవకలు జరిగాయంటూ వారం రోజుల క్రితం గ్రామ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ పంచాయతీ కార్యదర్శి ఇసంపల్లి నాగార్జునపై ఎంపీడీవో, డిపిఓ, కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. సోమవారం రికార్డులను పరిశీలించిన డిఎల్పిఓ ఎంబి లపై డిఈ సంతకం లేదని, గ్రామసభల తీర్మానాలలో ప్రత్యేక అధికారి సంతకం కూడా లేదని, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలకు, సమర్పించిన బిల్లులకు పొంతన లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శి నాగార్జునపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో రికార్డులన్నీ పరిశీలించి పై అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.




స్థానిక ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎలాంటి పనులు చేయకుండా, చేయని వాటికి కూడా లెక్కలు చూపెట్టడం సరైనది కాదని డిఎల్పిఓ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ రవినాయక్, ఉప సర్పంచ్ శాంతి వీరన్న, వార్డు సభ్యులు శ్రీదేవి సంతోష్,రాజేష్, నరేష్,కవిత సుమన్, స్థానికులు బాలు, బాషా, శ్రీనివాస్, సురేష్, రాజేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**పల్లె వెలుగు పాణ్యం**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం యొక్క ఉగాది బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డిలు సోమవారం ఆవిష్కరించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి యం.రామక్రిష్ణ, ఉగాది ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది మొదటిగా కర్నూలు లోని ఎమ్మెల్యే వారి స్వగృహ కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రములు, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈనెల 19 నుండి 21 వరకు జరుగు ఉగాది బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తూరు సుబ్బారాయుని ఉగాది బ్రహ్మోత్సవముల యందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్యాపిలిలో 17 న గ్రామ పంచాయతీ ఆదాయ వనరుల బహిరంగ వేలం

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ ఆదాయ వనరులపై 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వసూలు హక్కుల కోసం మంగళవారం మార్చి 17న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10:30 గంటలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఈ వేలం పాట జరుగుతుంది. ఈ క్రింది విభాగాలకు సంబంధించి పన్ను వసూలు చేసుకునే వారపు సంత దినసరి మార్కెట్. బస్టాండ్ ఫీజు వసూలు. కబేలా వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 8,00,000/- ఎనిమిది లక్షల రూపాయలు) ధరావత్తు మొత్తాన్ని ముందుగా పంచాయతీ కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుంది. ధరావత్తు చెల్లించిన వారు మాత్రమే వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు అర్హులు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఈ వేలం నిర్వహించబడుతుంది. గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించే ఈ వేలం పాటకు ఆసక్తి గల కాంట్రాక్టర్లు, వ్యాపారులు సకాలంలో హాజరుకావాలని పంచాయతీ అభివృద్ధి అధికారి కోరారు.

## అన్నదాతల సంక్షేమమే ధ్యేయం:

తెదేపా నేత నరాల చంద్ర మౌళేశ్వర్ రెడ్డి



**మహానంది, పల్లె వెలుగు**

అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరిగి రైతులకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు.అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ల ద్వారా రైతులకు మూడు విడుతలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,బూత్ కన్వీనర్ నరాల జయచంద్ర రెడ్డి, సొసైటీ మెంబర్ సంపంగి సుబ్బయ్య,తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులు నశించాలి

జల్లె జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.



**కేసముద్రం, మార్చి 16**

అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ను అక్రమంగా హౌస్ అరెస్టులు చేస్తూ రాత్రిపూట మహిళలను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు అన్నారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులు నిరసిస్తూ సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ గత 30, 35 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఉద్యోగాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తూ, ఆరోగ్య సంరక్షణ కోసం పిల్లల ఎదుగుదల కోసం పాటుపడుతున్న అంగన్వాడీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతన నేలకు రూ.26 వేలు ఇవ్వాలని, బీమా సౌకర్యం 25 లక్షలు కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ అయిన వారికి తక్షణమే రిటర్మెంట్స్ బెనిఫిట్స్ చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సెంటర్లో ఖాళీగా ఉన్న చోట ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో లలిత, నిర్మల, రాజమణి, లలిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సన్‌రైజర్స్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక




**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 16**

సన్‌రైజర్స్ హైస్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో మరోసారి ప్రతిభను చాటుకున్నారు. హైదరాబాద్‌లోని ఒక్ సో యూనివర్సిటీలో ఈ నెల 19 నుండి 22 తేదీల వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సన్‌రైజర్స్ హైస్కూల్‌కు చెందిన మొత్తం 15 మంది విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. పాఠశాలలో క్రమం తప్పకుండా అందిస్తున్న క్రీడా శిక్షణ, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను సన్‌రైజర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజు అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన వంటి విలువలను పెంచుతాయని పేర్కొన్నారు. అలాగే క్రీడల ద్వారా సామాజిక నైపుణ్యాలు పెరిగి భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు పొందేందుకు దోహదపడతాయని చెప్పారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బలుగురి జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పి ఈ టీ లు శ్రీకాంత్, శివ, కె. మహిపాల్ విద్యార్థులకు శిక్షణ అందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఒంటిమిట్టలో నిరంతరాయంగా అన్నప్రసాదాల వితరణ -టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు







**ఒంటిమిట్ట పల్లి వెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణి చేస్తామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఒంటిమిట్టలోని పరిపాలనా భవనంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. మీడియాతో మాట్లాడిన ముఖ్యాంశాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామిబ్రహ్మోత్సవాలు ఈనెల 27వ తేదీ నుండి ఏప్రిల్ 5 తేదీ వరకు 9 రోజులు పాటు వైభవంగా నిర్వహిస్తామన్నారు.– రాష్ట్ర విభజన అనంతరం శ్రీరామనవమి ఉత్సవాలు ఒంటిమిట్టలో రాష్ట్ర పండుగ నిర్వహిస్తున్నాం.– టిటిడి ఆధ్వర్యంలో 2016 నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు శ్రీ రాముల వారి కళ్యాణం నిర్వహిస్తున్నాం. ఏప్రిల్ 1 తేదీ సీతారాముల కళ్యాణానికి విస్తృత ఏర్పాట్లు – రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు– శ్రీ సీతారాముల కళ్యాణానికి విచ్చేసేభక్తులకు ఉచితంగా రూ. 50 విలువగల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అందిస్తాం.– భక్తులకు అన్నప్రసాదాలు త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేస్తాం. జిల్లా అధికారులు, టిటిడి సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేస్తున్నాం. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రపంచవ్యాప్తంగా వీక్షించడానికి ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందిస్తాం. రూ. 4 కోట్ల రూపాయలతో విద్యుత్ దీపాలంకరణ ఎల్ఈడి , పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు రూ. 20. 17 కోట్లతో 108 అడుగుల జాంబవంతుడు విగ్రహం నిర్మించేలా చర్యలు చేపడుతున్నాం మాస్టర్ ప్లాన్ లో భాగంలో 37 కోట్లతో 100 గదులు నిర్మిస్తున్నాం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఈరోజు నుంచి ఒంటిమిట్టలో భక్తులకు మూడు పూటలా అన్నప్రసాదాలు అందిస్తున్నాం. అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు.ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు ప్రారంభించారు. గత ఏడాది శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఒంటిమిట్టకు విచ్చేసే భక్తులకు అన్నప్రసాదాలను నిరంతరంగా అందించాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనల మేరకు అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించమన్నారు భక్తులకు అన్నప్రసాదాలను అందించేందుకు జర్మన్ షెడ్ ను ఏర్పాటు చేశారు. అందులో భక్తులు కూర్చుని అన్నప్రసాదాలు స్వీకరించేలా ఏర్పాట్లు చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్న టిటిడి ఛైర్మెన్ అంతకుముందు శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో స్వామివారిని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు దర్శించుకున్నారు. ఆలయం వద్దకు రాగానే ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం టిటిడి ఛైర్మెన్ కుతీర్థప్రసాదాలను అందించారు. కల్యాణ వేదికను పరిశీలించిన టిటిడి ఛైర్మెన్ ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను టిటిడి ఛైర్మెన్ పరిశీలించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా, అన్నప్రసాదాల పంపిణీ, కల్యాణాన్ని భక్తులు ఆనందంగా వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, ఎస్పీ శ్రీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, సివీఎస్వో శ్రీ కే వి మురళీకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి బడ్జెట్లో కనీసం 18 శాతం నిధులను కేటాయించాలి







**కనీస వసతుల కల్పనకై దాతల సహాయం తీసుకునే దుస్థితి ఎందుకు. కార్పొరేట్ పాఠశాలలను మరిపించేలా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి. టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ డిమాండ్.**

**కేసముద్రం, మార్చి 16**

:తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే బడ్జెట్లో విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి కనీసం 18శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్వల్ప విరామ సమయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో ప్రాథమిక పాఠశాల కేసముద్రం విలేజ్ లో, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో అర్పనపల్లి పాఠశాలలో నినదిస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది విద్యా వ్యవస్థే అని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. అరకొర నిధులు వెచ్చించి, ప్రభుత్వ బడులు అంటేనే పేదల బడులని గత ప్రభుత్వాలు చిత్రీకరించాయని, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించడం అంటే అవమానంగా భావించేలా చేశాయని విమర్శించారు. ఇప్పటికైనా ఈ దుస్థితికి చరమగీతం పాడాలని, కార్పొరేట్ పాఠశాలలను మరిపించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, అందుకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చే పిఆర్సి ఇప్పటికే చాలా ఆలస్యమైందని, ఇంకా ఐదు డిఏలు పెండింగ్ లోనే ఉన్నాయని, సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ బకాయిలు సంవత్సరం కాలంగా పెండింగ్ లోనే ఉన్నాయని, తద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనే పెండింగ్‌లో ఉన్న అన్నింటినీ ఇచ్చేలా అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల ఖాళీ పోస్టుల భర్తీ, పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను ఈ బడ్జెట్‌లో చేర్చాలని కోరారు. ఇప్పటికే రాజస్థాన్ 18 శాతం, హిమాచల్ ప్రదేశ్ 19 శాతం, అస్సాం 20 శాతం, బీహార్ 21శాతం తమ బడ్జెట్లో కేటాయించాయని గుర్తు చేశారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదనే విషయం ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, భూక్య శ్రీను, ఎ.రమాదేవి, బి.సురేష్, టి.బిజాయ్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు





ములుగు జిల్లా బ్యూరో, మార్చి 16

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు భూసంబంధిత సమస్యలు, నివాస గృహాలు, పెన్షన్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 46 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో భూ సమస్యలు 13, ఇందిరమ్మ ఇండ్లు 4, పెన్షన్ 6, ఉద్యోగాల కల్పన 6, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీపై సంబంధిత శాఖాధికారులు సానుకూలంగా స్పందించి నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. అలాగే అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను కూడా సంబంధిత అధికారుల ద్వారా నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి




జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్.

మహబూబాబాద్, మార్చి 16

వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఖచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత తదితర అంశాలను ఖచ్చితంగా అమలుపరచాలని, పరిష్కరించిన ఫైళ్ళ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల అధికారులు, క్షేత్రస్థాయి మండల అధికారులకు సూచించారు. సీనియర్ సిటిజన్స్, భూ సంబంధిత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, దివ్యాంగుల పెన్షన్, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు. మండల ప్రధాన కార్యాస్థానం నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత ఇనుగుర్తి, గార్ల, డోర్నకల్, కేసముద్రం, చిన్న గూడూరు తహశీల్దార్లతో భూ సమస్య పరిష్కారం చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన 156 దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని జిల్లాల కార్యాలయ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆనందంలో భాగస్వాములైన కోట్ల అనుచరులు:

## అన్నదాత సుఖీభవ' లబ్ధిదారులతో శ్రీనివాసులు భేటీ

పల్లె వెలుగు -ప్యాపిలి

గౌరవనీయులు డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులను నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్యాపిలి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ టి. శ్రీనివాసులు ప్యాపిలి గ్రామంలో పర్యటించి, ప్రభుత్వ సాయం అందుకున్న రైతుల సంతోషాన్ని పంచుకున్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యం ఈ పర్యటనలో భాగంగా శ్రీనివాసులు కేవలం లబ్ధిదారులనే కాకుండా, సాంకేతిక కారణాల వల్ల లేదా ఇతర సమస్యల వల్ల ఇంకా డబ్బులు జమకాని రైతులను కూడా కలుసుకున్నారు. రైతులకు అండగా ఉంటూ వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచన డబ్బులు పడని రైతుల విషయంలో ఆయన సానుకూలంగా స్పందిస్తూ కింది సూచనలు చేశారు: డబ్బులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వెంటనే సంబంధిత గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లాలి. అక్కడ అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్లను కలిసి, తమ వివరాలను సరిచూసుకోవాలి. అర్హత ఉండి సాయం అందని వారు వెంటనే తిరిగి అప్లై చేసుకోవాలని ఆయన కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయం: "రైతులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అండగా ఉంటారు. ప్రతి అర్హత ఉన్న రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందే వరకు మేము కృషి చేస్తాం" అని శ్రీనివాసులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# నాలుగు లేబర్ కోడ్స్ అమలును వెనక్కి తీసుకోవాలి

ఇఫ్టు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుగా నిరసన.




మహబూబాబాద్, మార్చి 16

:తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడులను అమలు చేయలేమంటూ మార్చి 16 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని, కార్మికల హక్కులకు తీవ్ర నష్టకరమైన నాలుగు లేబర్ కోడులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, స్కీం వర్కర్లు అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కనీస వేతనం అమలు చేయాలని, షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలో పనిచేసే లక్షల కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను తక్షణం విడుదల చేయాలని తదితర డిమాండ్లతో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హలవత్ లింగన్న, ఏపూరి వీరభద్రంలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కార్మిక చట్టాలలో 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు లేబర్ కోర్సులను రూపొందించిన విషయం అందరికీ తెలిసినదే, లేబర్ కోర్స్ అమల్లోకి వస్తే గత చట్టాలలో ఉన్న అరా కోరా కార్మిక ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకుండా పోతాయి. కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైనా కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, 8 గంటల పని దినపు హక్కు, సమ్మెలు ఏర్పాటు చేసుకునే హక్కు, యాజమాన్యంతో కానీ, ప్రభుత్వంతో గాని నేగోషియన్ జరిపే హక్కు దూరమయ్యే ప్రమాదం తీవ్రంగా పొంచి ఉన్నది. కోట్లాదిమంది కార్మికులు లేబర్ కోడ్స్ వలన కార్మికుల జాబితా నుండి తొలగించబడతారు. శాశ్వత ఉపాధ్యాయ వ్యవస్థ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ నెలకొంటుంది. వలస కార్మికులను కాంట్రాక్టు కార్మికుల జాబితాలో చేర్చి వారి సంఖ్యను ఐదు నుంచి పదికి పెంచడం వలన వేలాది మంది కార్మికులకు ఎలాంటి పద్ధతి, రక్షణ లేకుండా పోతున్నది. కార్మికులకు వారి పని స్థలాలలో తగిన రక్షణ లేక భద్రత లేక అనేకమంది మృత్యువాత పడుతున్న ప్రమాదంలో డజన్ల సంఖ్యలో కార్మికులు మృత్యువాత పడ్డ విషయం తాజాగా మన ముందుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న అరాకోరా పర్యవేక్షణ ఉన్న తనిఖీ వ్యవస్థ ఎత్తివేశారు. వేతనాల చెల్లింపు కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న రాజ్యాంగ నిర్దేశపు ఆదేశాలను, సుప్రీంకోర్టు తీర్పును బేఖాతర్ చేస్తున్న పరిస్థితులలో రూపొందించిన వేతన కోడ్ పరిస్థితిలకు మరింత తోడ్పాటు అందిస్తుంది. అందువల్ల కార్మికుల వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైన లేబర్ కోర్సులను కేంద్ర ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారని, లేని యెడల పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు భూక్య రాము, తేజావత్ శోభన్, పులిగిల్ల మల్లయ్య, అల్లి ఏకాంబరం, పట్టాభి, మల్లేశం, సురేష్, లింగన్న, జయశంకర్, గోపి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన2027పై

## అధికారులకు శిక్షణ కార్యక్రమం

ములుగు జిల్లా బ్యూరో మార్చి 16:



దేశాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు జనాభా గణన2027 కీలకమని అధికారులు తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధికారులు హోబాలాల్, సరళ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో జనాభా గణన2027 నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు గణన ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈసారి దేశంలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా గణన ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. అలాగే ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా విభజించే విధానం, గణన నిర్వహణకు సంబంధించిన విధానాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనాభా లెక్కల అధికారి సీపీఓ ప్రకాష్, గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

- బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత.
- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.






**ములుగు జిల్లాబ్యూరో మార్చి 16**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశమును జిల్లా సంక్షేమ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు హాజరై మాట్లాడుతూ మన జిల్లాలో నూతనంగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా 14 మంది జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఉన్న మండల, గ్రామ, వార్డు బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం పరుస్తూ జిల్లాలోని బాలలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. జిల్లాలోని బాలల రక్షణ పై అవగాహన కల్పించడం, ఆరు సంవత్సరాల పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడడం, బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం, బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం, గ్రామ సభల్లో బాలల గురించి చర్చించేలా చూడటం, బాల్యవివాహాల వల్ల, పిల్లలను పనిలోకి పంపించడం వల్ల ఎదురయ్యే అనర్థాలను గుర్తించి అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలను బాలల స్నేహపూర్వక గ్రామంగా, బాలల ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు కృషి దిశగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని బాలల హక్కుల సంరక్షణ కొరకు పని చేసే జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ తదితర సంస్థలని పర్యవేక్షిస్తూ ఉన్నతమైన సేవలను బాలలకు అందేలాగా ఈ కమిటీ చూస్తుందనీ జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమ లత తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కమిటీ సభ్యులకు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కమిటీ సభ్యులతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివిధ జిల్లా అధికారులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ డిమాండ్



**కేసముద్రం, మార్చి 16**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో సిపిఐ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధిక ధరను అదుపు చేయాల్సింది పోయి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచుతుందని విమర్శించారు. ఒక్క శాతం ఉన్న ధనవంతుల కోసం బీజేపీ ప్రభుత్వం పాటుపడుతూ వారికి అనేక రకాల రాయితీలిస్తూ పేద ప్రజలపై మాత్రం అధిక భారాన్ని మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు మూకుమ్మడిగా దాడి చేయడం వలన సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. యుద్ధం వలన ఇరాన్ లోని చమురు, గ్యాస్ పేద ప్రజలకు అందడం లేదని, దీంతో వంట నూనెలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్టు చేస్తూ సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలకు గ్యాస్ అందుబాటులో లేకుండా పోయి చివరికి కట్టెల పొయ్యి దిక్కు అయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య, రాజబోయిన శ్రీను, రాజు, నగేష్, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జూన్ నెల తిరుమల దర్శన కోటా విడుదల



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు జూన్ నెల కు సంబంధించిన వివిధ దర్శనాలు , గదుల కోటా వివరాలను టీటీడీ ఈనెల 18న విడుదల చేయనుంది. తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు గాను జూన్ నెల కు సంబంధించిన వివిధ దర్శనాలు, గదుల కోటా వివరాలను టీటీడీ ఈనెల 18న విడుదల చేయనుంది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం మార్చి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఈ టికెట్లు పొందిన వారు మార్చి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని వెల్లడించింది. 21న ఆర్జిత సేవా టికెట్టైయిన కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, జ్యేష్ఠాభిషేకం టికెట్లను ఉదయం 10 గంటలకు, వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని అధికారులు వివరించారు. 23న ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల, శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను , మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను విడుదల చేస్తామని, భక్తులు శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరారు.

# ఇరాన్ యుద్ధం -వంటగ్యాస్ మంటలు

వంటగ్యాస్ మంటలు ఇరాన్ యుద్ధం ప్రభావం ఇంట్లోకి వచ్చేసింది. వంటింట్లో మంటలు పుట్టిస్తున్నది. దేశవ్యాప్తంగా హోటళ్లు, దాబాలు, హాస్టళ్లు, క్యాంటీన్లు మొత్తంగా మూతపడుతున్నాయి. లేదా వంటకాలను పరిమితం చేస్తున్నాయి. బడిపిల్లల మధ్యాహ్న భోజనానికి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇరాన్ యుద్ధం ప్రభావం ఇంట్లోకి వచ్చేసింది. వంటింట్లో మంటలు పుట్టిస్తున్నది. దేశవ్యాప్తంగా హోటళ్లు, దాబాలు, హాస్టళ్లు, క్యాంటీన్లు మొత్తంగా మూతపడుతున్నాయి. లేదా వంటకాలను పరిమితం చేస్తున్నాయి. బడిపిల్లల మధ్యాహ్న భోజనానికి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇంటికి సమయానికి రావాల్సిన సిలిండర్ ఆలస్యం కావడంతో ప్రజలు ఆందోళనతో గ్యాస్ గోదాములకు పరుగులెత్తుతున్నారు. సిలిండర్ల కోసం బారులు తీరిన జనాల దృశ్యాలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. డీలర్లు కమర్షియల్ వంటగ్యాస్ సిలిండర్ సరఫరాపై చేతులెత్తేస్తున్నారు. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ ప్రత్యామ్నాయాలపై ఆలోచనలు జరుగుతున్నాయి. అవకాశం ఉన్నచోట్ల కట్టెలపొయ్యిలకు మారిపోతున్నారు. ఆన్‌లైన్ సేల్స్ నుంచి ఇండక్షన్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు మాయమయ్యాయని వార్తలు వెలువడుతున్నాయి. మరోవైపు రైల్వే క్యాటరింగ్‌లోనూ ప్రత్యామ్నాయాల కోసం వెంపర్లాడుతున్నారు. వాణిజ్య సరఫరాను పునరుద్ధరించకపోతే హైదరాబాద్‌తో సహా తెలంగాణ అంతటా దాదాపు 90 శాతం హోటళ్లు, తినుబండారాల కేంద్రాలు 48 గంటల్లోపు మూసివేయవలసి వస్తుందని తెలంగాణ రాష్ట్ర హోటల్ అసోసియేషన్ హెచ్చరించింది. వాణిజ్య సంస్థలన్నిటినీ ఒకేగాటన కట్టి సరఫరా జరుపుతుండటం వల్ల హోటళ్ల వంటి నిత్యావసర వ్యవస్థ కుప్పకూలింది. సందట్లో సడేమియా బ్లాక్ మార్కెట్ దందా విజృంభిస్తున్నది. మరోవైపు ఆటోలు, ఇతర వాహనాలు కూడా గ్యాస్ ఫిల్లింగ్ కోసం బంకుల ముందు బారులు తీరుతున్నాయి. తక్షణం సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కేంద్ర పెట్రోలియం మంత్రికి రాసిన లేఖలో సూచించారు. ఇంత జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం 'దేశవ్యాప్తంగా సంక్షోభం లేదంటూ' సమస్యను తక్కువ చేసి చూపేందుకు ప్రయత్నించడం విడ్డూరం. తక్షణం 10% గ్యాస్ ఉత్పత్తి పెంచమని రిఫైనరీలకు ఆదేశాలు జారీ చేయడాన్ని చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడమేనని చెప్పక తప్పదు. కేంద్రం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వంటి పథకాలు పెట్టి వంట గ్యాస్ ఉపయోగాన్ని కేంద్రం ప్రోత్సహించింది. ప్రధాని వ్యక్తిగత ప్రచారానికి గ్యాస్ సిలిండర్‌ను వాడుకున్నారు. మరోవైపు గట్టుచప్పుడు కాకుండా సబ్సిడీలకు మంగళం పాడుతూ తాను మోయాల్సిన భారాన్ని ప్రజలకు బదిలీ చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకున్నది. అంతేకాక ధరలు పెంచింది. తాజాగా వాణిజ్య సిలిండర్ ధరను ఒ పెంచింది. అయినప్పటికీ పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా స్థిరమైన సరఫరాలు, నిల్వలు నిర్వహించడంలో అసమర్థతను చాటుకున్నది. యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నవేళ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేకపోయిందన్నది వాస్తవం. ఫలితంగా దేశం వంటగ్యాస్ కొరతతో సతమతం అవుతున్నది. పైగా ప్రభుత్వం ముక్తసరి ప్రకటనలతో, అప్పుడప్పుడు ట్వీట్‌ల ద్వారా మాత్రమే సమాచారాన్ని చేరవేస్తున్నది. దీనివల్ల ఇంధన లభ్యతపై హామీల కంటే వేగంగా భయాందోళనలు వ్యాపించాయి. అంటే సరఫరాను మెరుగుపర్చేందుకు సకాలంలో తగిన చర్యలు తీసుకోవడం, సర్కారు పెద్దల ద్వారా నేరుగా భరోసా కల్పించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైంది. ఈ సమస్య ఇప్పటికిప్పుడు వచ్చిపడింది కాదు. విదేశాంగ విధానంలో తప్పటడుగులు సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధం దాదాపుగా అనివార్యమని తేలిపోయిన తరుణంలో ప్రధాని మోదీ హుటాహుటిన ఇజ్రాయెల్‌కు వెళ్లి ఆ దేశానికి మద్దతు తెలుపడం విమర్శల పాలైంది. ఇరాన్ దగ్గర అపారమైన చమురు నిల్వలున్నాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. ఇప్పుడు భారత్‌కు చమురు రవాణా చేస్తున్న నౌకలపై అక్కడ క్షిపణి దాడులు జరుగుతున్నాయి. ఇలా ఇరాన్‌ను వ్యూహాత్మకంగా దూరం చేసుకోవడంతో ఇప్పుడు దేశం మెడకు సమస్యల ఉచ్చు బిగిస్తున్నది. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడి జరిపితే ఎదురయ్యే పరిణామాల్లో చమురు, సహజవాయువు కొరత ముఖ్యమైనదని ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. దేశ చమురు అవసరాల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉన్నప్పుడు మరింత అప్రమత్తత అవసరం. కానీ కేంద్ర ప్రభుత్వం చమురు దిగమతుల విషయంలో బయటి ఒత్తిళ్లకు తలొగ్గి ఊగిసలాట ధోరణి ప్రదర్శించడం మనం చూస్తున్నాం. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు విషయంలో అమెరికా దాష్టీకం ప్రదర్శిస్తున్నది. ఇది దేశ సార్వభౌమాధికారానికి సవాల్‌గా మారింది. ప్రపంచ మార్కెట్లను స్థిరీకరించడానికి అమెరికా ఇప్పుడు భారతదేశం మళ్లీ రష్యన్ చమురును దిగుమతి చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నది. అయతే గతంలోలాగా చమురు ధరలపై రాయితీలు ఉండబోవని రష్యా స్పష్టం చేయడంతో భారత్ పరిస్థితి ఇరకాటంలో పడింది. ఇలా అగ్రరాజ్యాల ఆటలో పావుగా మారడం భారత్‌కు ఏమాత్రం క్షేమకరం కాదు.సబ్సిడీలకు మంగళం పాడుతూ తాను మోయాల్సిన భారాన్ని ప్రజలకు బదిలీ చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకున్నది. అంతేకాక ధరలు పెంచింది. తాజాగా వాణిజ్య సిలిండర్ ధరను ఒ పెంచింది. అయినప్పటికీ పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా స్థిరమైన సరఫరాలు, నిల్వలు నిర్వహించడంలో అసమర్థతను చాటుకున్నది. యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నవేళ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేకపోయిందన్నది వాస్తవం. ఫలితంగా దేశం వంటగ్యాస్ కొరతతో సతమతం అవుతున్నది. పైగా ప్రభుత్వం ముక్తసరి ప్రకటనలతో, అప్పుడప్పుడు ట్వీట్‌ల ద్వారా మాత్రమే సమాచారాన్ని చేరవేస్తున్నది. దీనివల్ల ఇంధన లభ్యతపై హామీల కంటే వేగంగా భయాందోళనలు వ్యాపించాయి. అంటే సరఫరాను మెరుగుపర్చేందుకు సకాలంలో తగిన చర్యలు తీసుకోవడం, సర్కారు పెద్దల ద్వారా నేరుగా భరోసా కల్పించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైంది. ఈ సమస్య ఇప్పటికిప్పుడు వచ్చిపడింది కాదు. విదేశాంగ విధానంలో తప్పటడుగులు సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధం దాదాపుగా అనివార్యమని తేలిపోయిన తరుణంలో ప్రధాని మోదీ హుటాహుటిన ఇజ్రాయెల్‌కు వెళ్లి ఆ దేశానికి మద్దతు తెలుపడం విమర్శల పాలైంది. ఇరాన్ దగ్గర అపారమైన చమురు నిల్వలున్నాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. ఇప్పుడు భారత్‌కు చమురు రవాణా చేస్తున్న నౌకలపై అక్కడ క్షిపణి దాడులు జరుగుతున్నాయి. ఇలా ఇరాన్‌ను వ్యూహాత్మకంగా దూరం చేసుకోవడంతో ఇప్పుడు దేశం మెడకు సమస్యల ఉచ్చు బిగిస్తున్నది.



ఇరాన్‌పైఅయతే గతంలోలాగా చమురు ధరలపై రాయితీలు ఉండబోవని రష్యా స్పష్టం చేయడంతో భారత్ పరిస్థితి ఇరకాటంలో పడింది. ఇలా అగ్రరాజ్యాల ఆటలో పావుగా మారడం భారత్‌కు ఏమాత్రం క్షేమకరం కాదు.సబ్సిడీలకు మంగళం పాడుతూ తాను మోయాల్సిన భారాన్ని ప్రజలకు బదిలీ చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకున్నది. అంతేకాక ధరలు పెంచింది. తాజాగా వాణిజ్య సిలిండర్ ధరను ఒ పెంచింది. అయినప్పటికీ పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా స్థిరమైన సరఫరాలు, నిల్వలు నిర్వహించడంలో అసమర్థతను చాటుకున్నది. యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నవేళ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేకపోయిందన్నది వాస్తవం. ఫలితంగా దేశం వంటగ్యాస్ కొరతతో సతమతం అవుతున్నది. పైగా ప్రభుత్వం ముక్తసరి ప్రకటనలతో, అప్పుడప్పుడు ట్వీట్‌ల ద్వారా మాత్రమే సమాచారాన్ని చేరవేస్తున్నది. దీనివల్ల ఇంధన లభ్యతపై హామీల కంటే వేగంగా భయాందోళనలు వ్యాపించాయి. అంటే సరఫరాను మెరుగుపర్చేందుకు సకాలంలో తగిన చర్యలు తీసుకోవడం, సర్కారు పెద్దల ద్వారా నేరుగా భరోసా కల్పించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైంది. ఈ సమస్య ఇప్పటికిప్పుడు వచ్చిపడింది కాదు. విదేశాంగ విధానంలో తప్పటడుగులు సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధం దాదాపుగా అనివార్యమని తేలిపోయిన తరుణంలో ప్రధాని మోదీ హుటాహుటిన ఇజ్రాయెల్‌కు వెళ్లి ఆ దేశానికి మద్దతు తెలుపడం విమర్శల పాలైంది. ఇరాన్ దగ్గర అపారమైన చమురు నిల్వలున్నాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. ఇప్పుడు భారత్‌కు చమురు రవాణా చేస్తున్న నౌకలపై అక్కడ క్షిపణి దాడులు జరుగుతున్నాయి. ఇలా ఇరాన్‌ను వ్యూహాత్మకంగా దూరం చేసుకోవడంతో ఇప్పుడు దేశం మెడకు సమస్యల ఉచ్చు బిగిస్తున్నది. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడి జరిపితే ఎదురయ్యే పరిణామాల్లో చమురు, సహజవాయువు కొరత ముఖ్యమైనదని ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. దేశ చమురు అవసరాల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉన్నప్పుడు మరింత అప్రమత్తత అవసరం. కానీ కేంద్ర ప్రభుత్వం చమురు దిగమతుల విషయంలో బయటి ఒత్తిళ్లకు తలొగ్గి ఊగిసలాట ధోరణి ప్రదర్శించడం మనం చూస్తున్నాం. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు విషయంలో అమెరికా దాష్టీకం ప్రదర్శిస్తున్నది. ఇది దేశ సార్వభౌమాధికారానికి సవాల్‌గా మారింది. ప్రపంచ మార్కెట్లను స్థిరీకరించడానికి అమెరికా ఇప్పుడు భారతదేశం మళ్లీ రష్యన్ చమురును దిగుమతి చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నది. అయతే గతంలోలాగా చమురు ధరలపై రాయితీలు ఉండబోవని రష్యా స్పష్టం చేయడంతో భారత్ పరిస్థితి ఇరకాటంలో పడింది. ఇలా అగ్రరాజ్యాల ఆటలో పావుగా మారడం భారత్‌కు ఏమాత్రం క్షేమకరం కాదు.

# శివ సన్నిధిలో నంది 'నిశ్చల' దీక్ష: ఆ చూపు వెనుక ఉన్న ఆధ్యాత్మిక మర్మం ఏమిటి

పల్లె వెలుగు, కర్నూలు బ్యూరో

శివాలయానికి వెళ్లగానే మనకు మొదట కనిపించేది, గంభీరంగా కూర్చుని శివలింగాన్ని తదేకంగా చూస్తున్న నందీశ్వరుడు. ఆ విగ్రహం వెనుక ఉన్న భక్తి, త్యాగం మరియు అంతరార్థం ప్రతి భక్తుడు తెలుసుకోవలసిన ఒక అద్భుత కావ్యం. అమరత్వం పొందిన అపార భక్తి: నంది జన్మవృత్తాంతం. పూర్వం శిలాదుడు అనే మహర్షి సంతానం కోసం పరమశివుడిని వేడుకున్నాడు. తనకు పుట్టబోయే బిడ్డ మరణం లేనివాడై, సాక్షాత్తు ఆ శివుడి వలె ఉండాలని కోరుకున్నాడు. మహర్షి తపస్సుకు మెచ్చిన శంకరుడు, యజ్ఞకుండం నుంచి ఒక దివ్యతేజస్సు గల బాలుడిగా ఉద్భవించాడు. అతడే నంది. తండ్రి కోరిక మేరకు శివ సేవలోనే తరించాలని నిశ్చయించుకున్న నంది, కఠోర దీక్షతో పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకున్నాడు. వరంగా మారిన సేవ: "నీ కళ్ళ ముందే నేనుండాలి"ప్రసన్నమైన శివుడు వరం కోరుకోమనగా, నంది రాజ్యాలు లేదా భోగభాగ్యాలు అడగలేదు. "స్వామీ! నా దృష్టి ఎప్పుడూ నీ పైనే ఉండాలి. నీ సేవలో నేను ధన్యుడిని కావాలి. నిన్ను మోసే వాహనంగా, నీ గణాలకు నాయకుడిగా నన్ను స్వీకరించు" అని ప్రార్థించాడు. నంది కోరికను మన్నించిన భోళాశంకరుడు, తన వాహనంగా, తన



ద్వారపాలకుడిగా మరియు ప్రాణసమానమైన భక్తుడిగా నందికి తన ఎదుటే స్థానాన్ని ఇచ్చాడు. నందీశ్వరుడి తదేక వీక్షణ: మూడు ముఖ్య కారణాలు ఆజ్ఞ కోసం ఎదురుచూపు శివుడు తరచుగా సమాధి స్థితిలో (గాఢ నిద్ర లేదా ధ్యానం) ఉంటాడు. ఆయన కళ్లు తెరిచిన వెంటనే ఇచ్చే మొదటి ఆజ్ఞను వినడానికి, ఏ క్షణాన ఏ సంజ్ఞ చేస్తారో అని నంది అప్రమత్తంగా వేచి ఉంటాడు. అది లోక కల్యాణానికి సంబంధించిన పని కావచ్చని నంది నమ్మకం. ఏకాగ్రతకు పరాకాష్ఠ నంది చూపు మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది. మనస్సు అనే ఎద్దు (నంది) అటు ఇటు పరుగులు తీయకుండా, భగవంతుడనే లక్ష్యం వైపు స్థిరంగా ఉంటేనే జ్ఞానోదయం కలుగుతుందని దీని అర్థం. జీవాత్మ – పరమాత్మ బంధం: ఆధ్యాత్మిక శాస్త్రం ప్రకారం, నంది మనలోని జీవాత్మకు ప్రతిరూపం. శివుడు పరమాత్మ. జీవుడు తన చూపును (ధ్యానాన్ని) నిరంతరం పరమాత్మపై ఉంచినప్పుడే జనన మరణ చక్రం నుండి విముక్తి పొందుతాడు. నంది చెవిలో రహస్యం: భక్తుల విన్నపం శివుడు ధ్యానంలో ఉన్నప్పుడు ఆయనకు భంగం కలిగించడం దేవుళ్లకు కూడా సాధ్యం కాదు. అందుకే భక్తులు తమ మనసులోని కోరికలను నంది చెవిలో మౌనంగా చెబుతారు. నంది ఆ కోరికలను స్వీకరించి, శివుడు ధ్యానం నుండి మేల్కొన్నప్పుడు ఆయన దృష్టికి తీసుకెళ్తాడని లోకప్రసిద్ధమైన నమ్మకం. మీకు తెలుసా? ∩ నంది రెండు కొమ్ముల మధ్య నుండి శివలింగాన్ని దర్శించుకోవడాన్ని 'శృంగ దర్శనం' అంటారు. కొమ్ములను జ్ఞానానికి, వైరాగ్యానికి చిహ్నంగా భావిస్తారు. ఈ రెండింటి మధ్య నుండి చూసినప్పుడే శివతత్వం అర్థమవుతుంది. ముగింపు: నంది చూపులో క్రూరత్వం ఉండదు, కేవలం ప్రేమ మరియు అమితమైన భక్తి మాత్రమే ఉంటాయి. శివాలయానికి వెళ్ళినప్పుడు ఆ నంది చూపును గమనించండి.. అది మనల్ని మనం అంతర్మథనం చేసుకోమని, భగవంతుడిపై మనసు లగ్నం చేయమని గుర్తు చేస్తూనే ఉంటుంది.

నాగేంద్రుడు కర్నూలు బ్యూరో

9490974408

# ముజఫర్ నగర్‌లో 'ఆదివారం' అంటేనే వణుకు

**రాజకీయ పడగ నీడన 32వ వార్డు యువత..**

**రౌడీయిజానికి అడ్డాగా కల్లూరు అర్బన్!**

**100 మంది ఘర్షణను ఆపిన జర్నలిస్టులు.. చేష్టలుడుగి చూస్తున్న నేతలు!**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఒకప్పుడు ఆత్మీయ పలకరింపులు, కులమతాలకు అతీతమైన బంధాలతో ఆదర్శంగా నిలిచిన కర్నూలు నగరం 32వ వార్డు ముజఫర్ నగర్ ప్రాంతం.. నేడు రౌడీయిజానికి చిరునామాగా మారుతోంది. "విభజించు.. పాలించు" అనే కుటిల రాజకీయాల పుణ్యమా అని, ప్రశాంతంగా ఉండాల్సిన కాలనీ ఉద్రిక్తతలకు నిలయంగా మారింది. ముఖ్యంగా ఆదివారం వచ్చిందంటే చాలు.. ఇక్కడి ప్రజలు గుండె చేతపట్టుకుని బతకాల్సిన దుస్థితి ఏర్పడింది. రాజకీయ స్వార్థానికి బలిపశువులవుతున్న యువత! కార్మిక వర్గం అధికంగా ఉండే ఈ ప్రాంతంలో ఓట్ల వేట కోసం రాజకీయ పార్టీలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయి. అభివృద్ధిని విస్మరించి, కులం, మతం పేరుతో చిచ్చు పెడుతూ వారిని తమ స్వార్థానికి వాడుకుంటున్నాయి. మద్యం, మత్తు పదార్థాలు, జూదానికి బానిసలుగా మారుతున్న యువత.. భవిష్యత్తును నాశనం చేసుకుని నేరస్తులుగా మారుతున్నారు. ఇప్పటికే కొందరు యువకులు రైళ్ల కింద పడి, ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నా.. నాయకుల్లో మాత్రం మార్పు రాకపోవడం గమనార్హం. జర్నలిస్టుల చొరవతో తప్పిన పెను ప్రమాదం! గత ఆదివారం ఈ ప్రాంతంలో రౌడీయిజం పరాకాష్టకు చేరింది. సుమారు 100 మంది యువకులు రెండు వర్గాలుగా విడిపోయి తీవ్ర ఘర్షణకు దిగారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఉద్రిక్త పరిస్థితుల్లో.. స్థానిక నాయకులు, పోలీసులు పట్టించుకోకపోయినా, జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి రంగంలోకి దిగారు. ఆవేశంతో రగిలిపోతున్న యువకులకు నచ్చజెప్పి, వారిని శాంతింపజేయడంతో ఒక పెద్ద రక్తపాతం తృటిలో తప్పింది. ప్రజల సూటి ప్రశ్న: నాయకులు ఎక్కడ? వార్డులో ఇన్ని రాజకీయ పార్టీలు, ఇందరు నాయకులు ఉన్నా.. ప్రజలకు రక్షణ కల్పించలేని మీరు మాకెందుకు? అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. "పార్టీలు చేయలేని పనిని జర్నలిస్టులు చేసి చూపారు. నాయకులకు కనీసం ఆ




జర్నలిస్టులకున్న ధైర్యం, బాధ్యతలో ఒక శాతం ఉన్నా మా బతుకులు ఇలా ఉండేవి కావు" అని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మారరా? యువతను నేరస్తులుగా మారుస్తున్న ఈ 'విద్వేష రాజకీయాలకు' చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ముజఫర్ నగర్‌లో శాంతిభద్రతలను కాపాడాలని, యువతకు మంచి భవిష్యత్తు అందించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఈ అగ్నిపర్వతం ఏ క్షణమైనా పేలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# వారోత్సవాలు డోర్ టు డోర్ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి











ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 16

గోనెగండ్ల మండల పరిధిలోని పిల్లిగుండ్ల, నెరుడుప్పల గ్రామాల్లో నిర్వహించిన "రైతన్న మీకోసం వారోత్సవాలు డోర్ టు డోర్ అన్నదాత సుఖీభవ" కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో రూ.62 లక్షల వ్యయంతో జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఈ సంవత్సరానికి వ్యవసాయ ఖర్చుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ.20,000 ఆర్థిక సహాయం గురించి గ్రామస్థులకు, రైతులకు వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పలు ప్రాంతాలను సందర్శించి, కొత్త రహదారులు, డ్రైనేజీలు, ప్రజా సమస్యలు మరియు పారిశుద్ధ్య అంశాలపై సంబంధిత శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటక భక్తులకు అన్నదానం



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని మఠం వద్ద కర్ణాటక భక్తుల కోసం హైదరాబాదుకు చెందిన సురేఖ రాణి అనే ఆధ్యాత్మికవేత్త వేలాది మందికి అన్నదానం చేయించారు. చైతన్య స్వామి అన్నదాన విశిష్టతను దానగుణం గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పోక చిన్నయోగయ్య గడ్డం సాంబశివుడు, నంద్యాల రామకృష్ణ, దూదేకుల శంకర్, చింతకుంట్ల ప్రసాద్, గువ్వల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

పల్లె వెలుగు



ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం. పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అందువల్ల వారి ఆరోగ్యం కాపాడటం కూడా మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.పారిశుధ్య కార్మికులు రోజువారీ పనుల్లో భద్రతా నియమాలను పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైనప్పుడు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారి ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అవసరమన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటీ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తామని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.సిబ్బందికి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంతరెడ్డి,వైస్ ఛైర్మెన్ యం. డి. షఫీ ఉల్లా, 40 వ వార్డు కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, శానిటేరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ వైద్య అధికారులు,సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి; ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాల పట్ల వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో పోలీస్ శాఖ తరపున వాహనదారులకు, డ్రైవర్లకు, ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ప్రమాదాలను అడ్డంకులను గమనించాలని సూచించారు ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని అన్నారు తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు.ప్రజలు రోడ్డు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరుకోవాలని కోరారు.

# వడాయిగూడెం భూములపై.. సర్కార్ లడాయి

**యాదాద్రి భువనగిరి, మార్చి 12**

వడాయిగూడెం భూములపై.. సర్కార్ లడాయి.. బ్యాంకు రుణాలు సైతం బంద్.. ఇబ్బందుల్లో రైతన్న ఊరంతా నిషేధిత జాబితాలోకి గ్రామాన్ని పీవోబీలో చేర్చిన ప్రభుత్వం 336 ఇండ్లు, 467ఎకరాల సాగు భూములు..దశాబ్దాలుగా నివాసం.. అమ్మకాలు, కొనుగోళ్లు ఇప్పుడవి భూదాన్ భూములంటూ ప్రభుత్వం కొర్రీ నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు( బ్యాంకు రుణాలు సైతం బంద్.. ఇబ్బందుల్లో రైతన్న చెట్టు, పుట్ట.. గుడి, బడి.. చేను, చెల్క.. జాగా, ఇల్లు.. ఒక్కటి కాదు.. రెండు కాదు.. ఊరు ఊరంతా నిషేధిత జాబితాలో చేర్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదల ఇండ్లు, వ్యవసాయ భూములను ఉన్నపళంగా పీవోబీలో పొందుపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పేదలు చెట్టు, పుట్ట.. గుడి, బడి.. చేను, చెల్క.. జాగా, ఇల్లు.. ఒక్కటి కాదు.. రెండు కాదు.. ఊరు ఊరంతా నిషేధిత జాబితాలో చేర్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదల ఇండ్లు, వ్యవసాయ భూములను ఉన్నపళంగా పీవోబీలో పొందుపరిచారు. వడాయిగూడెం గ్రామంలో దశాబ్దాలుగా ఉన్న వాటిని సైతం 22-ఏ జాబితాలో పెట్టారు. ఫలితంగా క్రయవిక్రయాలకు వీలు లేకుండా పోయింది. దీంతో గ్రామ ప్రజలంతా లబోదిబోమంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 336 ఇండ్లు పీవోబీలోకి..యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామం.. లక్ష్మీనరసింహస్వామి కొలువైన యాదగిరిగుట్ట పట్టణాన్ని ఆనుకొని ఉంటుంది. గ్రామంలో సుమారు 1200 మంది జనాభా ఉన్నది. గ్రామంలో సర్వే నంబర్ 518లో మొత్తం 349 ఇంటి నంబర్లు ఉన్నాయి. వీటిల్లో 336 నివాస గృహాలు ఉన్నాయి. దాదాపు అంతా పేద, మధ్య




తరగతి వర్గాలకు చెందిన వారే దశాబ్దాలుగా నివాసముంటున్నారు. వీటితోపాటు బొడ్రాయి, పోచమ్మ గుడి, హనుమాన్ ఆలయం, మహిళా భవనం, పీడబ్ల్యూఎస్ బోరు మోటార్, పీర్ల కొట్టం, వాటర్ ఫిల్టర్ రూమ్, ఉప్పలమ్మ, దుర్గమ్మ, బుగ్గ పోచమ్మ ఆలయాలు, ప్రాథమిక పాఠశాలు, ఎల్లమ్మ ఆలయం, అంగన్‌వాడీ స్కూల్ ఉంది. అటు సొంత ఇండ్లతోపాటు ఇటు గ్రామంలోని గుడులు, బడులు, ప్రభుత్వ భవనాలు సైతం నిషేధిత జాబితాలో చేర్చారు. 467ఎకరాల వ్యవసాయ భూములు గ్రామంలో మొత్తం 467 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రైతులు ప్రశాంతంగా తమ పనులు చేసుకుంటున్నారు. ఈ మొత్తం 467 ఎకరాలు సైతం పీవోబీలో పొందుపరిచారు. వాస్తవానికి గ్రామంలో కేవలం 20 ఎకరాలు మాత్రమే భూదాన్ భూములు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు కూడా ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇన్ని రోజులు లేనిదీ ఇప్పుడు కొత్తగా పీవోబీ ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై వడాయిగూడెం గ్రామ కార్యదర్శి ఆమనిని వివరణ కోరగా, భూదాన్ భూముల కేసు నేపథ్యంలో ఉన్నతాధికారులు ఊరంతా పీవోబీలో చేర్చారని స్పష్టం చేశారు. ఇక అమ్మలేరు.. కొనలేరు..ఈ గ్రామ ప్రజలంతా సుమారు 80 నుంచి 90 ఏండ్ల నుంచి ఇక్కడే నివాసముంటున్నారు. ఇండ్లు కట్టుకొని, ఇంటి నంబర్లు తీసుకున్నారు. నెలనెలా పన్నులు కూడా చెల్లిస్తున్నారు. విద్యుత్, నల్లా కనెక్షన్లు తీసుకున్నారు. బ్యాంకు రుణాలు కూడా పొందారు. అవసరం ఉన్నప్పుడు అమ్ముకున్నారు. కొనుక్కున్నారు. యాదగిరిగుట్ట క్షేత్రానికి దగ్గరగా ఉండటంతో పాటు భూములకు మంచి డిమాండ్ ఉండటంతో అనేక మంది ఇతరుల నుంచి వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. ఇలా చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కూడా ప్లాట్లు కొనుక్కున్నారు. స్థానికంగా ఉన్నోళ్లు అప్పులు చేసి ఇండ్లు నిర్మించుకున్నారు. కానీ జనవరిలో పీవోబీలో చేర్చడంలో క్రయవిక్రయాలు పూర్తి నిలిచిపోయాయి. ఇండ్లు రిజిస్ట్రేషన్ కావడంలేదు. అవసరానికి అమ్మలేని పరిస్థితి. వ్యవసాయ భూములకు బ్యాంకులు రుణాలు ఇవ్వడంలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామ ప్రజలు అగ్గిమీద గుగ్గి లం అవుతున్నారు. ఇటీవల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సైతం కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. త్వరలో ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. రాష్ట్ర స్థాయి నేతలను కలిసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పీవోబీలో నుంచి తమ గ్రామాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. పీవోబీ నుంచి మినహాయించాలి..వడాయిగూడెం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 518లో దశాబ్దాలుగా నిర్మించుకున్న నివాస గృహాలను నిషేధిత జాబితాలో పెట్టడం సరికాదు. వ్యవసాయం భూములను సైతం ఆ జాబితాలో పెట్టడం ఎంత వరకు సబబు. కేవలం 20 ఎకరాలు భూదాన్ భూములు ఉంటే.. మొత్తానికి మొత్తం ఊరంతా 22-ఏలో ఎలా పెడతారు..? వెంటనే నిషేధిత జాబితా నుంచి గ్రామాన్ని మినహాయించాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్-2026

**ఆయన చూపిన సిద్ధాంత మార్గంతో ముందుకు సాగుదాం**

**బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు హాలహర్వి బోయ భీమయ్య బిజెపి మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్**

**నందవరం పల్లె వెలుగు మార్చి 16**

మండల కేంద్రంలోని ముత్తన్న థియేటర్ ఆవరణంలో బిజెపి కిసాన్ మోర్చా నందవరం మండల అధ్యక్షులు హాలహర్వి బోయ భీమయ్య,బిజెపి మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్-2026 కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం ఒక సాధారణ సమావేశం కాదని ఇది సంస్థ బలోపేతానికి ప్రారంభమైన శక్తివంతమైన కార్యాచరణ అని ఆయన స్ఫూర్తిని స్మరించుకుంటూ



ఆయన చూపిన సిద్ధాంత మార్గంలో మనమంతా ముందుకు సాగాలన్నారు.అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నామని దేశంలో జరుగుతున్న ఎన్నో విషయాలు ఈ కార్యక్రమంతో ప్రజలకు చేరవేస్తున్నారన్నారు.అలాగే మండలంలో ప్రతి గ్రామంలో నాయకులను,కార్యకర్తలను కలుపుకొని



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ బిజెపి అధ్యక్షులు విజిఏ దయాసాగర్,మండల బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ గవ్వల నారాయణ,బిజెపి నాయకులు హాలహర్వి అమృత్,దేవపుత్ర,మాల కాశీం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు డ్రైనేజీలు ఒక కోటి 50 లక్షలు మంజూరు





**మండల అధ్యక్షులు కాసిం వలి**

**నందవరం పల్లె వెలుగు మార్చి 16**

నందవరం మండలం మాచాపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి సహకారంతో దాదాపు 14 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీ యందు సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేయుచున్నాము అదేవిధంగా సంక్షేమంతో పాటు అభివృద్ధిని రెండు కళ్ళతో తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతోఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి సహకారంతో నందవరం మండలంలో ఒక కోటి 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మాచాపురం గ్రామంలో పంచాయతీ రాజ్ ఏ ఈ నరసింహులు కాంట్రాక్టర్ సీతారాముడు టిడిపిమండల పార్టీ అధ్యక్షులు ఖాసిం వలి సామేలు బడిషావలి చిన్నరాజు వలి జగ్జీవన్



దేవ సాయం ఏసు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి

**పల్లె వెలుగు**



వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించి వారి మన్ననలను పొందాలని చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు మాంగల్య షాపింగ్ మాల్ సమీపంలో 62వ మినిస్టర్ వైట్ షోరూంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీలతో అతిపెద్ద స్టోర్ గా మినిస్టర్ వైట్ అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను సూర్యాపేటలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. సూర్యాపేటలో ఈ స్టోర్ దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ రామ సుబ్రహ్మణ్యం, మేనేజర్ వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, సంద్రపాటి విజయ్, కొనతం రాజేష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారూఖ్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయని ఆర్జేడీ ఎమ్మెల్యే

**పల్లె వెలుగు**



తల్లికి అనారోగ్యమని వెల్లడి బీహార్ రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఓటింగ్‌కు రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) ఎమ్మెల్యే ఫైసల్ రెహమాన్ గైర్హాజరయ్యారు. తన తల్లికి అనారోగ్యం కారణంగా ఓటు వేయలేకపోయినట్లు తెలిపారు. ఎవరికైనా తల్లి కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. బీహార్ రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఓటింగ్‌కు రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) ఎమ్మెల్యే ఫైసల్ రెహమాన్ గైర్హాజరయ్యారు. తన తల్లికి అనారోగ్యం కారణంగా ఓటు వేయలేకపోయినట్లు తెలిపారు. ఎవరికైనా తల్లి కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. బీహార్‌లో సోమవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆర్జేడీ ఎమ్మెల్యే ఫైసల్ రెహమాన్‌తో పాటు ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఓటుకు దూరంగా ఉన్నారు. కాగా, తన తల్లి అనారోగ్యం కారణంగా ఢిల్లీలో ఉన్నట్లు ఆర్జేడీ ఎమ్మెల్యే ఫైసల్ రెహమాన్ తెలిపారు. ఓటింగ్‌లో పాల్గొనడానికి తాను ఢిల్లీ నుంచి పాట్నాకు బయలుదేరినట్లు చెప్పారు. అయితే తన తల్లి ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు తెలియడంతో ఢిల్లీకి తిరిగి వెళ్లినట్లు వివరించారు. తన పరిస్థితి పార్టీ నాయకత్వానికి తెలుసని చెప్పారు. 'ఎవరికైనా తల్లి కంటే ముఖ్యమైనది ఏదీ లేదు' అని అన్నారు. మరోవైపు బీహార్ రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. మహాకూటమికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఓటు వేయలేదు. రెహమాన్ కాకుండా, ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలైన మనోహర్ ప్రసాద్, సురేంద్ర కుష్వాహా, మనోజ్ విశ్వాస్ కూడా ఓటింగ్‌కు హాజరు కాలేదు. దీంతో మహాకూటమికి చెందిన ఆర్జేడీ అభ్యర్థి ఏడీ సింగ్‌కు 41 గాను 37 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అయితే ఎన్డీయేకు చెందిన మొత్తం 202 మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్, జేడీయూ నేత రామ్‌నాథ్ ఠాకూర్, బీజేపీ నేతలు నితిన్ నబిన్, ఉపేంద్ర కుష్వాహ విజయం దాదాపు ఖాయమని తెలుస్తున్నది. ఐదో అభ్యర్థి శివేష్ కుమార్‌కు సుమారు 38 ఓట్లు పోలు కావడంతో ఆయన ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

## 'హిందూ, ముస్లింల ఐక్యతతో సమాజం ముందుకు'

**నేరేడుచర్ల, మార్చి 16 :**



హిందూ, ముస్లింలు ఐక్యతతో ముందుకు సాగాలని, అలాంటప్పుడే సమాజం బలంగా ముందుకు వెళుతుందని జనసేన పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఆయన ఇఫ్తార్ విందు ఇచ్చారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పెద్ద మసీదీలో 14వ వార్డు కౌన్సిలర్, జనసేన నాయకురాలు విజయలక్ష్మి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. అయితే తన తల్లి ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు తెలియడంతో ఢిల్లీకి తిరిగి వెళ్లినట్లు వివరించారు. తన పరిస్థితి పార్టీ నాయకత్వానికి తెలుసని చెప్పారు. రంజాన్ మాసం అంటే ఓపిక, ప్రేమ, సహనం అన్నారు. వీటన్నింటిని పాటిస్తూ ముస్లింలు ఈ దీక్షను కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొమ్మురాజు శ్రీను, సాయి చరణ్, అనిల్ నాయుడు, ప్రసాద్, అర్జున్, ఇబ్రహీం, గౌస్, ఇస్యుక్, ఖాజా, అక్బర్, రహీం, ముస్లిం పెద్దలు, జన సైనికులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com